
# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

బుధవారం 23, ఆగష్టు , 2023 16 పేజీలు


## మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే!



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

16లో..

# అక్కల మధ్య యుద్ధం



2 లో..

**ప్రభాతవార్త ప్రతినిధి,ములుగుజిల్లా :** ఆ ఇద్దరిదీ ఉద్యమనేపథ్యం... ఇద్దరి మధ్య జరగబోతోంది ప్రజాస్వామ ఎన్నికల యుద్ధం. విజయం ఎవరిదీ అనేది ఇప్పటికిప్పడే తేలది కాకపోయినా జరగబోయే భవిష్యత్ కాలమంతా ఉత్కంఠభరితం. అలాంటి ఉత్కంఠకు కేరాఫ్‌గా మారబోతోంది ములుగు నియోజక వర్గం. కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు నువ్వా నేనా అనేరీతిలో పోరాడేలా సాగనుంది అక్కడ అక్కలమధ్య సమరం. తెలంగాణలోనే ఓ ప్రత్యేక వాతావరణంలో జరగనున్న ములుగు ఎన్నిక భవిష్యత్ రాజకీయాల్లో కాబోతోంది సంచలనం.

- ఇద్దరిదీ ఉద్యమ నేపథ్యం.
- అన్నలకేమో ఇరకాటం
- ఎవరివైపో అడవి'స్నేహం'
- ఆదివాసీలు సగం..సగం
- ప్రహ్లాద అడుగులే ఇక్కడ కీలకం
- బిఆర్ఎస్‌కు ములుగే లక్ష్యం
- కాంగ్రెస్‌కు గెలుపే అనివార్యం
- పోరుహోరులో ఎవరిదో విజయం
- సీతక్క లక్ష్యంగా కెటిఆర్ వ్యూహం
- జ్యోతక్క రూపంలో సరికొత్త ప్రయోగం

### టికెట్ ఆశించి
## భంగపాటుకు గురైన ఎమ్మెల్యే రాజయ్య

**మద్దతు దారులతో సమావేశమై**
**కన్నీటి పర్యంతమైన రాజయ్య**
**అందరూ సంయమనంతో పనిచేయాలని సూచన**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య టికెట్ తనకే వస్తుందని ఆశించి చివరకు సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ జాబితాలో తనకు చోటు దక్కకుండా కడియం శ్రీహరికి ఇస్తూ పార్టీ అధినేత తీసుకున్న నిర్ణయంతీసుకోవడంతో టికెట్ ఆశించిన రాజయ్యకు నిరాశే ఎదురుకావడంతో భంగపాటు తప్పలేదు.



2లో..



ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

16లో..

## నేటి పెద్దల ఓటు యువతకు స్ఫూర్తి

**ములుగు, ప్రభాతవార్త :** నేటి పెద్దల ఓటు హక్కు యువతకు స్ఫూర్తి, నవతకు జాగృతని, ప్రతి ఒక్కరు ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ వీడియో సమావేశ మందిరంలో వయోవృద్ధులకు పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక సదుపాయల కల్పన



## ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించు కోవాలి

16లో..

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి** రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం అంతర్జాతీయ

### ఎఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా
## గుర్తించాలి

ఎఎన్ఎంలపై నిర్లక్ష్యం వహించడం రాష్ట్ర ప్రభుత్వంకు తగదు : కొండా సురేఖ



9లో..

# అక్కల మధ్య యుద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

అన్నల ఇలాకాలో అక్కల మధ్య ఎన్నికలపోరు...రసవత్తరమైన రాజకీయాలకు వేదికగా మారబోతున్న ములుగు.మావోయిస్టు ఉద్యమ కుటుంబ నేపధ్యంఉన్న ఇద్దరి మధ్య ప్రజాస్వామ్యబద్దంగా జరగబోతున్న పోరుహోరులో ఏవర్గం ఎవరి పక్షన ఉంటోందో అనే ప్రశ్నలు చర్చనీయాంశంగా మారుతున్న పరిస్థితులు.ఒక బిగ్‌ఫైట్‌కు ములుగుజిల్లా వేదికగా రంగసిద్దం అవుతున్న సంధర్బంలో ఇక్కడ జరిగే ఎన్నిక రాష్ట్రంలోనే ఓ ప్రత్యేకతను సంతరించుకోబోతోంది అనడంలో ఎలాంటి సందేహంలేదు.

మావోల ఇలాకాలో మహ'పోరు'

మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ములుగుజిల్లాలో ఎన్నికలు అంటేనే ఓ రకమైన టెన్షన్.పైగా రెండు ప్రధాన పార్టీల మధ్య నువ్వా,నేనా అనేరీతిలో జరగబోయే వార్(ఫైర్..ఆ పోరులోనూ పోటీపడే వ్యక్తులూ సామాన్యులు కారు.ఇద్దరూ మహిళలే..ఇద్దరికీ మావోయిస్టు ఉద్యమ చరిత్రజాడలు ఉన్నాయి.ఇరువైపులనుండి అడవితో సాన్నిహిత్యం నెలకొని ఉంది.ఇప్పటికే సీతక్క అడవిని వీడి ప్రజా స్వామ్య బద్దమైన ఎన్నికల్లో ప్రతినిధిగా గెలిచి ప్రజలకు సేవచేసే భాధ్యతల్లో ఉంది. తెలుగుదేశం, కాంగ్రెస్‌పార్టీల తరపున ఎంఎల్ఏగా గెలిచి ప్రజాక్షేత్రంలో తనకంటూ ఓప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది.ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికలబరిలో ఉన్నప్పటికీ గెలుపు వెనక అడవిసహకారం ఎంతో కొంత ఉంటోందనేది జగమెరిగిన సత్యమే.అయితే ఈసారి జరగబోయే ఎన్నికల బరిలో సీతక్కను ఢీకొనే మరోఅక్కను బిఆర్ఎస్ రంగంలోకి దింపుతోంది.కెసిఆర్ ప్రకటించిన తొలి అభ్యర్థుల జాబితాలో ములుగు నియోజకవర్గంనుండి ప్రస్తుతం ఆజిల్లా పరిషత్ చైర్మన్‌గా భాధ్యతలు నిర్వర్తిస్తున్న బడేనాగజ్యోతిని అభ్యర్థిగా ప్రకటించడం పోరుజోరును హోరెత్తించేలా ఉందనేభావన నియోజక వర్గం ప్రజల్లో ఇప్పటికే వచ్చేసింది.సీతక్కకు పోటీగా జ్యోతక్కను దించడం వెనక అనేక లెక్కలు ఉన్నాయనేది అధికారపార్టీ శ్రేణుల అభిప్రాయం.

వెలుగు చీకటి లెక్కలనేపధ్యంలోనే..

సీతక్క గెలుపువెనక ఉన్న వెలుగు,చీకటి లెక్కలను అంచనా వేసిన తర్వాతే ఆమెకు దీటుగా అదే తరహా వ్యక్తిని అందులో మహిళను నిలబెట్టాలనే ఓ ప్రత్యేకమైన వ్యూహాత్మక ఎత్తుగడ అనంతరమే బడేనాగజ్యోతిని అభ్యర్థిగా అనుకొని కొద్ది నెలల ముందునుండే ఆమెపేరును సూచనప్రాయంగా వెలుగులోకి తెస్తూ వచ్చారు.ప్రస్తుత ప్రతిపక్ష ఎంఎల్ఏ గెలుపుకు దోహదపడిన అంశాలను ఒకొక్కటిగా బేరీజువేసుకుంటూ అక్కడ ఆమెను ఓడించాలంటే ఆమెకు గెలుపుకు ఏఏ అంశాలు సహకరించాయో ఆవే అంశాలకు దగ్గరగా ఉన్న వ్యక్తినే ఈసారి బరిలోకి దించితే గెలుపు తధ్యమే ధీమాతో బిఆర్ఎస్ ఆదిశగా అడుగులు వేస్తూ వెలుతోంది.అందులో భాగంగానే ఉద్యమనేపధ్యంలో వచ్చిన సీతక్కకు పోటీగా అదే ఉద్యమచరిత్ర నేపధ్యంఉన్న వ్యక్తినే పోటీగా దింపేదిశగా అధికారపార్టీ అడుగులు వేసింది.ప్రస్తుతం బిఆర్ఎస్‌పార్టీ ప్రకటించిన ములుగు అభ్యర్థి నాగజ్యోతి తండ్రి సైతం మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసాడు.మావోల ఉద్యమపురిటిగడ్డగా పేరొందిన కాల్వపల్లికి చెందిన బడే ప్రభాకర్ మావోయిస్టుపార్టీకి సంబందించి రాష్ట్రస్థాయిలో నాయకత్వ భాధ్యతలు వహించి ప్రజల్లో ఒగుర్తింపు తెచ్చుకున్న పరిస్థితి.ఆ కుటుంభంనుండే అనేకమంది ఉద్యమంలో పనిచేసిన దాఖలాలు ఉన్నాయి.అయితే అలాంటి ఉద్యమ చరిత్ర ఉన్న కుటుంభంనుండి ఉన్నతమైన విద్యను అభ్యసించిన నాగజ్యోతి సైతం ప్రజాసేవ దిశగా అడుగులు వేస్తున్న నేపధ్యంలో ఆమెను గ్రామసర్పంచ్‌గా అక్కడి ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం కొద్దినెలల కాలంలోనే వచ్చిన జెడ్‌పిటిసి ఎన్నికల్లో తాడ్వాయి మండలంనుండి పోటీచేసిన ఆమెను ప్రజలు తిరిగి ఆదరించి గెలిపించారు.ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంటున్న సమయంలోనే ములుగు జిల్లాపరిషత్ చైర్మన్ జగదీష్ అకాలమరణంతో జెడ్పీవైస్‌చైర్మన్‌గా ఉన్న జ్యోతిని అనూహ్యంగా జిల్లాపరిషత్ చైర్మన్ చేసారు.అందివచ్చిన అవకాశంతో ఆమె జిల్లాను చుట్టేస్తూ తన రాజకీయప్రాభల్యం పెంచుకునేరీతిలో పనిచేస్తూ పోతున్నారు.ఈ నేపధ్యంలోనే సీతక్క లక్ష్యంగా ఆమెగెలుపు అంశాలను స్టడీచేసిన బిఆర్ఎస్ అధిష్ఠానం అవే అంశాలు దాదాపు నాగజ్యోతికి సైతం (ఒక్కడబ్బుఅంశంతప్ప) దగ్గరగా ఉండటంతో ఆమెను బిఆర్ఎస్ ఎంఎల్ఏ అభ్యర్థిగా ప్రకటించారు.

అన్నలవైపు..

ప్రజాస్వామ్య బద్దమైన ఎన్నికల్లో సైతం గెలుపులు ఓటములను నిర్దేశించే ప్రక్రియలో మావోయిస్టుల ప్రమేయం ఉంటోందనేది జగమెరిగిన సత్యమే.అనేక సంధర్భాల్లో వివిధ ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికల్లో మావోయిస్టులు సైతం కొందరికి మద్దతుగా లేఖలు పంపుతూ ఎన్నికల్లో సైతం వారి ప్రమేయాన్ని చూపిస్తున్న పరిస్థితి ఉంది. అయితే ప్రతిపక్ష ఎంఎల్ఏ సీతక్క గెలుపు వెనక మావోల సహకారం ఉందనే బలమైన నమ్మకంతో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అదే మావోయిస్టు కుటుంబానికి చెందిన వ్యక్తినే ఆమెకు పోటీగా ఉంచితే గెలుపు అవకాశాలను చీల్చవచ్చునే ఆలోచనతోనే బడేనాగజ్యోతిని రంగంలోకి దించారనేది అటు అధికారపార్టీనుండే కాక జనంనుండి సైతంవస్తున్న అభిప్రాయం.అయితే ప్రస్తుతం ములుగు బరిలో ఇద్దరూ ఉద్యమనేపధ్యంఉన్న అభ్యర్థులే ఉన్న నేపధ్యంలో ఇద్దరిలో ఎవరికి మావోల సహకారం ఉంటోందీ అనేది చర్చనీయాంశంగా మారింది.కాకపోతే మావోల సహకారంలనేది ఈఎన్నికల్లో కీలకంగా మారుతోందనేది రాజకీయవిశ్లేషకుల అభిప్రాయం.మరోవైపు సీతక్కకు పోటీగా జ్యోతక్కను దింపడంవల్ల ఆదివాసీ ఓట్లలో సైతం ఎంతోకొంత చీలికవచ్చేఅవకాశాలు ఉంటాయి.ఇలాంటి చీలికలన్నీ కలిస్తే ఓ విజయానికి బాటలుపడేఅవకాశాలు ఉన్నాయనే దృఢమైన నమ్మకంతో బిఆర్ఎస్ వేస్తున్న ఎత్తుగడలు ఎంతమేరకు ఫలితాన్ని ఇస్తాయో భవిష్యత్ కాలమే చెపుతోంది.

ప్రహ్లాద ప్రమేయమే కీలకం

సీతక్కపై గెలిచే వ్యూహరచనల్లో భాగంగాఓట్ల చీలిక ఎత్తుగడను ప్రయోగిస్తున్న అధికారపార్టీ సొంతపార్టీనుండి వ్యతిరేకత రాకుండా చూసుకోవాల్సిన పరిస్థితి ఉంది.అందులో భాగంగానే పార్టీలో ముఖ్యమైన వ్యక్తులను పార్టీ టిక్కెట్ ఆశించి భంగపడినవారిని,కీలకమైన సామాజిక వర్గాలను సైతం సరిచేయాలి.అలాటివారిలో మాజీమంత్రిచందూలాల్ కుమారుడు ప్రహ్లాద ఉన్నారు.ఆయన కూడా ములుగు టిక్కెట్‌పై ఆశపెట్టుకున్నారనే సమాచారం.అలాంటి వ్యక్తి ప్రస్తుత పరిణామాలు నేపధ్యంలో తీవ్రమైన అసంతృప్తితో ఉండటం సహజం.మరి గెలుపు వ్యూహరచనలో భాగంగా జిల్లాలో కీలకనేతగా ఉన్న ప్రహ్లాదను కూడా అధిష్ఠానం బుజ్జగించి నాగజ్యోతి గెలుపులో భాస్వామ్యం చేయాల్సిన పరిస్థితి ఉంటోంది.ఎందుకంటే నియోజకవర్గంలో ఆదివాసీ ఓట్లకు దాదాపు దగ్గరగా ప్రహ్లదసామాజిక వర్గం ఓట్లు ఉన్నాయి.ఇప్పటికీ ములుగు జిల్లాలో మాజీమంత్రి చందూలాల్ అభిమానులు,అనుచరగణం ప్రతీమండలంలో ఉంది.వారంతా కలిసివచ్చి పనిచేస్తేనే బిఆర్ఎస్ గెలుపు సాధ్యమనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.సీతక్క గెలుపు అంశాల్లో చీలికతెచ్చి విజయంపై నమ్మకాన్ని పెంపొందించుకునే చర్యలతోపాటు ఇంటి సమస్యలు సైతం చక్కదిద్దుకోగలిగితే బిఆర్ఎస్ ములుగుపై పెట్టుకున్న ఆశలు తీరుతాయి.లేదంటే అసమ్మతివాదులు వేరేపార్టీకి వెళ్ళినా,స్వతంత్రంగా పోటీచేసినా చీలికచీలిక మధ్య విజయావకాశాలు పీలికలైయ్యే పరిస్థితులూ లేకపోలేదు.

# టికెట్ ఆశించి భంగపాటుకు గురైన ఎమ్మెల్యే రాజయ్య

(మొదటి పేజీ తరువాయి..)

ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మంగళవారం తన మద్దతు దారులతో సమావేశమై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. మనోవేదనతో కన్నీటిపర్యంతమయ్యారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహం దగ్గర వర్షంలోనే తడుసూనత కాసేపు మౌనదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహం ముందు పడుకుని బోరున విలపించారు. అనంతరం తనవద్దకు వచ్చిన కార్యకర్తలపై పడి ఎమ్మెల్యే కన్నీటిపర్యంతమయ్యారు. కార్యకర్తలు ఎవరూకూడా సంయమనం కోల్పోకుండా పనిచేయాలని ఆయన సూచించారు. కేసీఆర్ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి రమ్మనగానే ఆయన చెప్పిన మాట విన్నానని, నీస్థాయికి తగినవిధంగా నీకు అవకాశం ఇస్తానని మాట ఇచ్చారన్నారు. అధినాయకుడు ఇచ్చిన మాట ప్రకారం అందరం కలిసికట్టుగా బీఆర్ఎస్‌పార్టీలో పనిచేయాలని, అధినేత సీఎం కేసీఆర్ చెప్పిన విధంగా ఉంటూ కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని, 2001నుంచి ఇప్పటివరకు కేసీఆర్‌ను ఒక్కమాట కూడా అనలేదని ఆయన మాటను ప్రతీ ఒక్కరూ తూచ తప్పకుండా పాటించాలని రాజయ్య కార్యకర్తలకు సూచించారు.

## మృతుని అంత్యక్రియల్లో పాల్గొన్న శ్రీధర్‌బాబు

మహముత్తారం, ఆగష్టు 22, ప్రభాతవార్త

కాటారం మండలం బస్వాపూర్‌లో జరిగిర రోడ్డు ప్రమాదంలో మహముత్తారం మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బీసుల పోచయ్య మరణించగా ఉట్లపల్లిలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పోచయ్య అంత్యక్రియల్లో పాల్గొని పార్థీవదేహానికి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా పోలారం సర్పంచ్ భర్త వేల్పుల తిరుపతి తండ్రి బానయ్య, ములుగుపల్లి గ్రామంలో కీర్తి సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈపరామర్శల్లో వారితో పాటు పిసిసి సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, ఎంపిపి రత్నం సుబద్ర-సడువలి, ఎంపిటీసీ పుట్టపాక రాధ-రాజయ్య, మాజీ జడ్పీటీసీ మడిపెల్లి సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ కీర్తిబాయి, మాజీ సర్పంచ్ కాల్వపల్లి లక్ష్మయ్య, వార్డు సభ్యురాలు సువర్ణ, గాదె రవీందర్, రామినేని వెంకటరాజం, మహముత్తారం ఉపసర్పంచ్ వేముల మధుకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలపై ఆందోళనకు సిద్ధం

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై తాను ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు మండలంలోని జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మహేందర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం హడావుడిగా సంక్షేమ పథకాలు ముందుకు తెచ్చిందన్నారు. ఇందులో దళితబంధు మైనార్టీబంధు, బీసీ బంధు పథకాల పేరుతో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారన్నారు. ఇందులో అర్హులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎంపికలో అవకతవకలు జరుగుతున్నందున దీనిపై ఉద్యమించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నేటి నుండి మూడు రోజుల పాటు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా శాంతియుత ఆందోళన చేపడుతామన్నారు. ఇందుకు పోలీసులు తమకు అనుమతులు ఇవ్వాలని వారు పేర్కొన్నారు.

## ములుగు జిల్లా అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

గత ప్రభుత్వాలతో జిల్లాకు ఒరిగింది ఏమి లేదు

ఒరిస్సా ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు

గోవిందరావుపేట ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామంలో మంగళవారం పిఎస్ఆర్ గార్డెన్‌లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఒరిస్సా ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు విచ్చేసి, మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలతో జిల్లాకు ఒరిగింది ఏమి లేదు అని, అభివృద్ధి శూన్యమని, మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా అభివృద్ధి కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో బీజేపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమని ఆయన అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అధిక మెజారిటీతో బీజేపీ ఉండాలని మండల ముఖ్య కార్యకర్తలకు, జిల్లా పద్ధతికారులకు సూచించారు. అదేవిధంగా ములుగు నియోజకవర్గంలో బీజేపీ చాపకింద నీరు లాగా దూసుకెళ్లింది అని అన్నారు. ఆదివాసులకు భారతీయ జనతా పార్టీ వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆలోచన ప్రజలలో ఉందని అన్నారు. బీజేపీ ములుగు నియోజకవర్గంలో సమయానికి కేటాయిస్తే ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో కాషాయపు జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పాలసీ అండ్ రీసెర్చ్ ఇంచార్జ్ భూక్య రాజు నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్, పార్లమెంట్ కో కన్వీనర్ తక్కెళ్లపల్లి దేవేందర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి, జవహర్, జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివుడు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చంద్రజ్యోతి, జిల్లా కార్యదర్శులు స్వప్న, మండల అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలతో బురదమయంగా ఉన్న రోయ్యూరు ప్రధాన రహదారి

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ జిల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు సూచనల మేరకు మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం రొయ్యూరు గ్రామంలో మిషన్ భగీరథ సమీపంలో ఉన్నటువంటి రోడ్ రహదారిని మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య మాట్లాడుతూ.. మిషన్ భగీరథ సమీపంలోని రహదారి గుంతలతో, బురదమయంగా అధ్వానంగా ఉన్నదని, తుపాకులగూడెం, కన్నాయిగూడెం, చల్పాక ఇంకా మట్టు పక్కల ఇతర గ్రామాలన్ని ఏటూరునాగారం రావాలంటే ఈ దారి నుండి రావాలని అన్నారు. అదేవిధంగా గ్రామస్తులు, వాహనదారులు ఇటువంటి రహదారి నుండి రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి, వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయించాలని, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి మాడుగురి ప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, మండల ఉపాధ్యక్షులు ఎండి.రియాజ్, టౌన్ అధ్యక్షులు ఎండి.సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.సిరాజ్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## ధరఖాస్తుదారులందరికి గృహలక్ష్మీ పథకం వర్తింపచేయాలి

గార్ల, ఆగష్టు22 ప్రభాతవార్త:

ఎలాంటి నిబంధనలు లేకుండా ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మీ పథకం వర్తింపచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఏర్పాటు చేసిన మండల కమిటీ, శాఖాకార్యదర్శులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలనేరవేరుతుందని ప్రతిపేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి తీరుతామని ఆశచూపి తొమ్మిదేండ్లు గడిచిన పేదవాడి సొంతింటి కలకలగానే మిగిలిందన్నారు. ఇప్పటికైనా స్థలంలేని వారికి స్థలం కేటాయించి గృహలక్ష్మీ పథకం ద్వారా ఇళ్ళునిర్మించి ఇవ్వాలని, చాలమంది తక్కువ కాలవ్యవధి ఉండటంతో ధృవపత్రాలు లేక ధరఖాస్తులు వేసుకోలేక అర్హత ఉండి కూడ అనర్హులుగానే మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వంగా ఉన్న స్థలాలకు దస్తావేజులు లేకపోవడం ప్రభుత్వం నిబంధనలను సడలింపుచేసి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అంతేకాకుండా అర్హులైన వారికి నూతన రేషన్‌కార్డులను వెంటనే జారిచేయాలని, దళితబంధు పథకాన్ని పార్టీలకు అతీతంగా అర్హులైన దళితులందరికి వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు భూక్యహరి, గిరిప్రసాద్, కందునూరి ఈశ్వరలింగం, ఇమ్మడిగోవిందు, నాగమణి, రమా, ఉపేందర్‌రెడ్డి, మౌలానా, లోకేశ్వరావు, సత్యం, బాబు, శ్రీను,రామకృష్ణ, కందునూరి ఉమామహేశ్వరరావు, తదితరులున్నారు.

# ఏఎస్పీని సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ఏటూర్‌నాగారం, ఆగస్టు 22, ప్రభాతవార్త: స్థానిక ఏఎస్పీ కార్యాయలంలో ఏసీస్పీ సిరిశెట్టి సంకీర్తను ములుగు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురళీ కృష్ణ మరియు ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, సంఘ నాయకులు మంగళవారం మర్యాధపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మురళీ కృష్ణ మాటాడుతూ గత నెలలో ఏజెన్సీలోని కురిసిన భారీ వర్షాలు, వరదలతో పోలీసుల సేవలు మరవలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం బీసీ సంక్షేమ సంఘం మండల నాయకుడు గార ఆనంద్, భట్టు గోపి, భట్టు కొమరయ్య, రెబ్బల సత్యం, అంగాల వీరన్న,



కూనూరు మహేష్, ఎర్రళ్ల నాగరాజు,తదితరులు పాలొల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఏటూర్‌నాగారం, ఆగస్టు 22, ప్రభాతవార్త: ములుగు జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి మిషన్ భగీరథ కార్మికులను ప్రభుత్వం చాలీ చాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నామని, ప్రతి కార్మికుడికి ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా రూ. 5 కల్పించాలని, ఐడి కార్డులు ఇవ్వాలని,టీఆర్ఎస్ కేవి యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం హన్మకొండలోని మిషన్ భగీరథ కార్యాలయంలో ఎస్‌సీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందదర్భంగా ఎస్‌సి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తర్వలో పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో మిషన్ భగీరథ కార్మికుల ములుగు జిల్లా అధ్యక్షులు కాళ్ల రామకృష్ణ, కొండగొర్ల రాజేష్, లొంకా రాజు, కొండగొర్ల దుర్గారావు, బంగారు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పురుగులమందు తాగిన యువకుడు మృతి

గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త



పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మండలంలోని భూపతిపేట శివారు కోమటిపల్లి తండాకు చెందిన ధారావత్ శివరాం (26) అనే యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. శివరాం తన ఇంటి వద్ద ఈనెల 20న పురుగులమందు తాగి అపస్మారక స్థితికి చేరగా మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్న క్రమంలో ఆతను మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. కాగా చెన్నారావుపేట మండలం జల్లితండాకు చెందిన ట్రాన్స్‌జెండర్ కొర్ర ప్రవీణ్ అలియాస్ తాప్సి గత కొన్ని రోజులుగా ఫోన్లో వేధింపులకు గురి చేస్తున్న క్రమంలో తమ కుమారుడు ఆ వేధింపులు భరించలేక పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తల్లి నీలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దరా ప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఏఎన్ఎంలను రెగ్యూలరైజ్ చేసేంత వరకు సమ్మె విరమించేది లేదు

**-ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్**

కాటారం, ఆగస్టు 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సెకండ్ ఏఎన్ఎంల సమ్మె 7వ రోజులో భాగంగా జిల్లాలో ఉన్న ప్రతి పిహెచ్‌సీలో పని చేస్తున్న డిఈఓ, మొదటి ఏఎన్ఎంలకు పుష్పాలతో పాలు వినతిపత్రం ఇచ్చి సమ్మెకు సహకరించాలని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఏఐటియుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండవ ఏఎన్ ఎంలు అందరూ తమను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తుంటే వారి పనులను పిహెచ్‌సీలో ఉన్న మొదటి ఏఎన్ఎంలు, డాటా



ఎంట్రీ ఆపరేటర్‌లు చేస్తున్నారని, అలా చేయకుండా సమ్మెకు సహకరించాలని వారిని కలిసి వారికి పుష్పం ఇచ్చి కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కరోన సమయంలో ఏఎన్‌ంలను దేవుళ్లతో సమానంగా పోల్చారని, ఇప్పుడు వాళ్లను పట్టించుకోకపోవడం చాలా భాధాకరమని అన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలను ఎటువంటి పరీక్షలు లేకుండా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అలాగే నోటిఫికేషన్ రద్దు చేయాలని, రెగ్యూలర్ చేసేంత వరకు సమ్మెను విరమించే ప్రసక్తి లేదన్నారు. కరోన సమయంలో మరణించిన ఏఎన్ఎంలకు కారుణ్య నియమాకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భీమా సౌకర్యం రూ.50లక్షలు కల్పించాలని అలాగే హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఏఎన్ఎంలను భేషరతుగా రెగ్యూలర్ చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు సరళ, రజిత, రజిని, విజయలక్ష్మీ, శ్యామల, సునీత, శ్యామలత, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

**104 మంది దివ్యాంగులకు రూ.9 లక్షల 25 వేలతో 177 ఉపకరణాలు**

**ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త : దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో విద్యాశాఖ తరపున 104 మంది దివ్యాంగులకు రూ. 9,25,000 లు ఖర్చుతో 177 ఉపకరణాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఇదే వేదిక పైన ఎంపీపీ 107 మంది వంట కార్మికులకు తన స్వంత ఖర్చులతో ఏకరూప రంగు కలిగిన చీరలు ఇస్తానని ప్రకటించగా మహిళలందరు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకంలో పాఠశాల భవనాలు, మరమ్మతులు, మరుగు దొడ్లు, వంటశాలలు నిర్మిస్తున్నారని తెలిపారు. ఉన్నత పాఠశాలలో డిజిటల్ టీవీలు అందజేత విద్యార్థులకు డిజిటల్ బోధన చేస్తున్నారని ఆమె అన్నారు. ఎన్నికల ముందుకు సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా భవిత కేంద్రాలు ఏర్పాటు చేసి మానసిక, శారీరక ఇబ్బందులు ఉన్న పిల్లలకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నారని ఆమె వివరించారు. గతంలో పదేళ్ల నుండి కేసిఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో



సంక్షమే పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నారని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాధీ ముబారక్, కేసిఆర్ కిట్, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ వంటి పథకాలు ప్రవేశపెట్టి దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలను ఆకర్షిస్తున్నారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇక్బాల్, క్వాలిటి విద్యా కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఎంఈఓ సామల శ్రీనివాస్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు22,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆలుబాక గ్రామానికి చెందిన యర్రమాటి శ్రీధర్(46) అనే వ్యక్తి పురుగుమందు తాగి అత్మహత్య చేసుకున్నాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 20 తేదిన తన బందువుల ఇంట్లో శుభకార్యనికి వెళ్ళాడు అని అదే సమయంలో బందువులతో కలిసి మద్యం సేవించి ఇంటికి వెళ్తున్న సమయంలో బందువుల కారుకి ఢీకొట్టడం తో ఇంటికి వెళ్ళిన తరువాత ఇంట్లో వాళ్ళు మందలించడంతో మనస్దాపానికి గురై పురుగుల మందు తాగడంతో అది గమనించిన కుటుంబసభ్యులు వెంకటాపురం వైద్యశాలకి తరలించి ప్రాథమికచికిత్స అనంతరం మెరుగైన వైద్యకోసం భద్రాచలం తీసుకువెళ్ళగా మార్గం మద్యలో మరణించాడు అని కుటుంబసభ్యుల పిర్యాదుమేరాకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

### గుడుంబా స్దావరాలపై దాడులు



వెంకటాపురం(నూగూరు),ఆగస్టు22,ప్రభాతవార్త: మండల పరిధిలోని బెస్తాగూడెం గ్రామంలో గుట్టుగా నిర్వహిస్తున్న గుడుంబా స్దావరాలపై మంగళవారం నాడు పోలీసులు దాడులు నిర్వహించారు.ఈదాడుల్లో రెండువేల లీటర్ల బెల్లంపానకంను ధ్వంసం చేయగా పదిలీటర్ల గుడుంబాను తయారీకి ఉపయోగించే సామాగ్రిని స్వాదీనం చేసుకున్నారు పోలీసుల దాడులను పసిగట్టిన కొందరు తప్పించుకోగా బాడిశ శంకర్‌రావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఈసందర్బంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ చట్టవ్యతిరేఖ కార్యకలపాలకు పాల్పడితే సంహించేది లేదని గుండుంబా తమరుదారులు ఆవృత్తి వదలాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు గ్రామాల్లో ఎవరైన గుడంబా తయారు చేసిన,అమ్మకాలు జరిపిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు అటువంటి వారిపై చర్యలు తీసుకుంటాం అన్నారు ఈదాడుల్లో అయనతో పాటు స్దానికపోలీస్ సిబ్బంది,సీఆర్పిఎఫ్ బలగాలు పాల్గోన్నాయి.

### సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త : ములుగు జిల్లాలోని 14 పీహెచ్‌సీ సెంటర్లలో, మెడికల్ ఆఫీసర్లకు డీఇఓలకు ఫస్ట్ ఏఎన్ఎం లకు సమ్మెకు విఘాతం కలిగించకుండా ఉండడానికి, మా డ్యూటిలను మీరు చేయకూడదని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. మా న్యాయమైన సమస్యలు పరిష్కారం కావాలంటే మా డ్యూటీలను వేరే వారితో కూడా చేయించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం ల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# సంక్షేమ పథకాలంటూ ప్రజలను మభ్య పెడుతున్న ప్రభుత్వం

**-అవినీతి పరులకే బిఆర్ఎస్ పార్టీలో దక్కిన టికెట్ -కేసిఆర్ ఓటమి భయంతోనే రెండేసి చోట్ల పోటీ..! -రుణమాఫీ కాదది..మిత్తి మాఫీ పథకం -ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే -రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది -ధీమా వ్యక్తం చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

సంక్షేమ పథకాలంటూ ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని ఏఐసిసి కార్య దర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మంగళవారం కాటారం మండలంలోని ధన్వాడ లో గల తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్ విషయంలో అగ్రకులాలకు, అవినీతి, అక్రమాలు చేసిన వారికే పెద్దపీట వేశారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో మహిళలకు, మైనార్టీలకు ప్రాతినిధ్యం లేదని, సామాజిక న్యాయం కొరవడిందని అన్నారు. మహిళలను రాజకీయంగా ముందుకు తీసుకు వెళ్లే ఆలోచన లేకపోవడంతోనే టికెట్ల జాబితా లో ప్రాతినిధ్యం కొరవడిందని శ్రీధర్‌బాబు అన్నారు. సిఎం కేసిఆర్‌నే ఓటమి భయంతోటి రెండేసి చోట్ల బరిలో నిల్చోవడంతో వారికి ఓటమి భయం పట్టిందనే చెప్పుకోవచ్చన్నారు. ఎలాగైనా ప్రభుత్వం రాదనే గ్రహించి ముందుస్తుగా అనేక ఆరోపణలతో ఉన్న వారిని గుర్తించి జాబితా ప్రకటించారని అన్నారు. దీన్నంతటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. అదేవిధంగా రూతులు బ్యాంకుల వద్ద తీసుకున్న రుణాలపై గత కొన్ని ఏండ్లుగా ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా ఉండి ప్రస్తుతం రుణమాఫీ అంటూ కొత్త రకం పథకానికి తెరలేపారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పథకం అది కేవలం మిత్తి మాఫీ పథకం అని ఎద్దేవా చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఇలాంటి పథకాలతో ఆలోచనలు వస్తుంటాయని దాన్ని ప్రజల వద్దకు చేర్చి ఓట్లను ఆకర్షించుకునే విధంగా మల్చుకునే ప్రయత్నాల్లు చేస్తుంటారని అన్నారు. కానీ ప్రస్తుతం కేసిఆర్ గారడీ మాటలు వినే ఆలోచనలో తెలంగాణ ప్రజలు లేరన్నారు. ఏపథకం ప్రవేశపెట్టినా కానీ దాని అమలు తీరులో మాత్రం నైరాశ్యం కనబడుతూనే ఉంటుందని ఫలితంగా లబ్దిదారులకు మాత్రం అందని ద్రాక్షగానే మిగిలి పోయే పరిస్థితులు తెలంగాణ ప్రభుత్వం పెట్టిన ప్రతి పథకంలో జరుగడం కొసమెరుపన్నారు. మద్యం దుకాణాల పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజలు, రైతుల పట్ల లేనేలేదని స్పష్టంగా ప్రజలకు అర్థమైందని అన్నారు. 2008సంవత్సరంలో వైఎస్సార్ రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ చేశారని అన్నారు. కేవలం రైతు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈసమావేశంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒన్న వంశవర్ధన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, చీర్ల తిరుపతి రెడ్డి, బన్సోడ రామారావు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది

**-కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింతగా ప్రచారం చేయాలి -కార్యకర్తలకు పిలుపునిచ్చిన అస్సాం బిజెపి ఎమ్మెల్యే సుశాంత్ -బిజెపి పార్టీలో భారీగా చేరికలు**

**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింతగా ప్రచారం చేయాలని అస్సాం బిజెపి ఎమ్మెల్యే సుశాంత్ పిలుపునిచ్చారు. ప్రవాసి ఎమ్మెల్యే సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో అస్సాం ఎమ్మెల్యే సుశాంత్, జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్, మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, కాటారం, మల్హర్‌రావు మండలాల కమిటీ, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, సీనియర్ నాయకులతో పాటు బూత్ అధ్యక్షులతో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశాన్ని ప్రధాని మోడీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. వసలబీమా, ఆయూష్మాన్ భారత్, అదాస్ యోజన వంటి



పథకాలు తెలంగాణలో వస్తే ప్రజలు అందరూ మోడీకి ఓటు వేస్తారనే దుర్బుద్ధితో కేసిఆర్ అడ్డుకుంటున్నారన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని మోసం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాలను త్యాగం చేసి కొట్లాడిన సునీల్ రెడ్డి 2014లో టికెట్ ఇవ్వకుండా కేసిఆర్ డబ్బులకు టికెట్ అమ్ముకున్నారన్నారు. నిజమైన ఉద్యకారున్ని గెలిపివ్వక అవినీతి, అక్రమాలు చేసిన వారికి బిఆర్ఎస్ టికెట్ ఇచ్చారన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే అయిన శ్రీధర్‌బాబు కూడా ఏమి చేయలేదన్నారు. అనంతరం సుమారు 100మంది యువత, మహిళలు బిజెపి పార్టీలో చేరారు. బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, కో-కన్వీనర్ నాంపల్లి రమేష్, ప్రోగ్రాం కన్వీనర్ ఎడ్ల సదాశివ్, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా కార్యాలయ కార్యదర్శి రామకృష్ణ, జిల్లా మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయరెడ్డి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గోనె రాజిరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, గీట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తోడే శ్రీనివాస్ రెడ్డి, పర్తిరెడ్డి హన్మయ్య, మండల కార్యదర్శి బీసుల ఎర్రయ్య, పెంట మధు, ఓబీసీ మండల అధ్యక్షుడు గంగాధరి సమ్మయ్య, ఎస్సీసి మోర్చా అధ్యక్షుడు పులింగటి రాజమల్లు, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు శ్రీవాణి, సీనియర్ నాయకులు రాజమల్లు, అయిలి తిరుపతి, రాజిరెడ్డి, మల్కా మధుసూదన్, లక్ష్మీనారాయణ, కేశవ్, సంపత్, మెరుగు రాజయ్య, మల్లిక్, బొద్దు శివకుమార్, రాజయ్య, మోహన్, పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**-కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్**

**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

నిరాశ్రయులై నిలువ నీడలేని నిరుపేదల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం యొక్క లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, రాజకీయ నాయకుల ప్రమేయం ఉండకూడదని, నిజమైన అర్హులను గుర్తించి పారదర్శకంగా ఎంపిక చేయాలని కుల వివక్ష వ్యతిరేఖ పోరాల సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజుకు మంగళవారం వినతిపత్రాన్ని



అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సిఎం కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకాన్ని రాష్ట్ర ప్రజలం తా బిఆర్ఎస్ పార్టీని అభినందిస్తున్నారని అన్నారు. కావున గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపిక విషయంలో అధికార పార్టీ నాయకులు లేదా ప్రతిపక్ష పార్టీల నాయకుల ప్రమేయం లేకుండా ఎలాంటి పక్షపాతం చేపించకుండా ప్రభుత్వ అధికారులచే పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరిగినట్లయితే ప్రభుత్వం పట్ల ప్రజలకు మంచి అభిప్రాయం ఉంటుదని అన్నారు. లేనియెడల ప్రభుత్వం పట్ల ప్రభుత్వం పట్ల వ్యతిరేఖత ఏర్పడుతుందని అన్నారు. అదేవిధంగా లబ్దిదారుల ఎంపిక విషయంలో రాజకీయ నాయకుల జోక్యం కనిపిస్తే కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల దరఖాస్తుదారులందరినీ పోగుచేసి ప్రజాసంఘాల సహకారంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈకార్యక్రమంలో కేవిపిఎస్ మండల బాధ్యుడు కుమార్ తదితరులు ఉన్నారు.

## కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సిఎం సానుకూలం

**జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**



**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మంగళవారం ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి కేసిఆర్ సానుకూలంగా స్పందించినట్లుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మంగళవారం తెలిపారు. మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధూకర్‌ను అధికారికంగా ప్రకటన చేయగా పుట్ట మధూకర్‌తో పాటు ఆయన నివాసంలో కలిసిన సందర్భంగా కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరగా తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. తమ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మంథని బిఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధూకర్‌కు జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలకు శ్రీధర్‌బాబు పరామర్శ

**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన అజ్మీర బాలకిషన్, ధరసోత్ గాసిరం, హట్కర్ గోపిలు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మంగళవారం ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి ఓదార్చారు. మృతుల ఆత్మశాంతి చేకూరేలా వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా ముల్కల రాంరెడ్డి, సంతోష్ శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఓదార్చారు. అండగా ఉంటామని అధైర్యపడొద్దని బాధిత కుటుంబీకులకు శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ఈపరామర్శలో శ్రీధర్‌బాబుతో పాటు కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, కొత్తపల్లి ఎంపిటీసీ రూపాదేవి-ఒంసింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పుట్ట మధుతోనే అభివృద్ధి సాధ్యం

**మల్హర్‌రావు, ఆగష్టు 22, ప్రభాతవార్త**



మంథని నియోజకవర్గ అభివృద్ధి పుట్ట మధుతోనే సాధ్యం అని బిఆర్ఎస్ పార్టీ చిన్నతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు పులి రామన్న, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పులిగంటి మల్లేష్‌లు అన్నారు. మంగళవారం చిన్నతూండ్ల గ్రామంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన చేసిన అభివృద్ధి పనులతో పాటు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తిరిగి ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

ప్రభాతవార్త- హన్మకొండ:
అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. గత ఎన్నికల ఓటింగ్‌ను పరిశీలించినట్లయితే నర్సంపేట నియోజకవర్గంలో 90 శాతం ఓటింగ్ జరిగిందని అదే తూర్పు నియోజకవర్గంలో 73 శాతం మంది మాత్రమే ఓటింగ్‌లో పాల్గొన్నారని, నర్సంపేట నియోజకవర్గంలో పాల్గొన్న ఓటర్లను నిదర్శనంగా తీసుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గ పూర్తి స్థాయి ఓటింగ్‌కు పాల్గొనుటకు కృషి చేయాలని కలెక్టర్




అన్నారు. ఎన్నికల నిర్వాహణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వాలంటీర్లను ఏర్పాటు చేసి వృద్ధులు, పీడబ్ల్యూడీ ఓటర్లకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాలలో వృద్ధులకు వీల్ చైర్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ స్వీప్ నోడల్ ఆఫీసర్ నర్సింహమూర్తి, డీడబ్ల్యూఓ శారద, ఎలక్షన్ సూపరింటెండ్ విశ్వనారాయణ, మల్లారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి తదితర సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# మళ్లీ గెలిచి.. ప్రజా సేవకు పునరంకితమవుతా

-ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్



ప్రభాతవార్త-హన్మకొండ:
వరంగల్ పశ్చిమ శాసనసభ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుంచి నా పేరును ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు, కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఇన్నాళ్ల నా రాజకీయ జీవితంలో అండగా నిలిచిన తెలంగాణ వాదులు, గులాబీ శ్రేణులు, బుద్ధిజీవులకు ప్రత్యేక ధన్యవాదాలు. 2005 నుంచి నాటి టీఆర్ఎస్ పార్టీ, నేటి బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పని చేస్తున్నాను. నాడు కార్పొరేటర్‌గా పార్టీ బీఫాం ఇస్తే గెలిచి వచ్చాను. అనంతరం నగర అధ్యక్షుడి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాను. 2009లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ నిలిపితే గెలిచి ఉద్యమ సమయంలో కొట్లాడాను. తెలంగాణ వచ్చాక 2014, 2018లో పార్టీ అభ్యర్థిగా అవకాశం, నియోకవర్గ ప్రజలు, గులాబీ శ్రేణుల కృషితో గెలుపొందాను. రానున్న రోజుల్లో అందరిని కలుపుకొని వెళ్తు..మళ్లీ గెలిచి నియోజవర్గ ప్రజల సేవకు పునరంకితమవుతా. నాతో ఇన్నాళ్లు అండగా నిలిచిన గులాబీ శ్రేణులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నగుర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల ఆర్థిక సామాజికాభివృద్ధి సాధనకే గొర్రెల పంపిణీ

- ఎమ్మెల్యే అరూరి రమేష్



ప్రభాతవార్త- హన్మకొండ:
గ్రామీణ గొల్ల, కురుమలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతోనే గొర్రెల పంపిణీ పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా గొర్రెల గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ రాంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు 21 లక్షల విలువ చేసే 12 యూనిట్ల గొర్రెలను ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 70 శాతం సబ్సిడీతో 25 శాతం లబ్ధిదారుని వాటతో గొర్రెలను లబ్ధిదారులకు అందజేస్తుందని తెలిపారు. మాంసం ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉందని తెలంగాణ రాష్ట్రంలో మాంసం దిగుమతి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతోందని పేర్కొన్నారు. గొర్రె కాపరులు ఈ పథకాన్ని సద్వినియోగ పరుచుకొని ఆర్థికంగా బలపడే విధంగా గొర్రెల పెంపకం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, డివిజన్ నాయకులు, పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సంఘం గ్రామ అధ్యక్షులుగా అల్లాడి నారాయణ

పర్వతగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త
పర్వతగిరి మండల కేంద్రంలో మత్స్యపారిశ్రామిక సంఘం గ్రామ అధ్యక్షులుగా గోపనపల్లి గ్రామానికి చెందిన అల్లాడి నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వరంగల్ జిల్లా సొసైటి డైరెక్టర్ పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో చౌటపల్లి ఫ్యాక్స్ చైర్మన్ గొర్రె దేవేందర్, గోపనపల్లి ఎంపిటిసి సూర రమేష్, నారాయణపురం సర్పంచ్ కొత్తూరు రామ్మోహన్, గోపనపల్లి ఉపసర్పంచ్ సుర అశోక్, వివిధ గ్రామాల మధ్య పారిశ్రామిక అధ్యక్షులు, అశోక్, నీరటి శ్యామ్, తౌటి వెంకన్న, పూర్ణచందర్, పురుషోత్తం చింతకాయల మ్మయ్య, కొమురయ్య, వీరన్న, యాకలక్ష్మి, తోట రాజు, బాలబోయిన యాకయ్య, దోని దేవేందర్, దర్గయ్య, రాణి, చంద్రమౌళి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాటని విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ మహ్మద్ ముస్తఫా

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 21 ప్రభాతవార్త :
కేయూ బోటనీ విభాగ నూతన పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా ఆచార్య మహమ్మద్ ముస్తఫాను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ బి.లలితా కుమారి పదవి కాలం పూర్తి కావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య ముస్తాఫాను అభినందించారు.

# మైక్రో బయాలజీ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 21 ప్రభాతవార్త :
కేయూ మైక్రో బయాలజీ విభాగ నూతన పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ శ్రీనివాస్ ముంజుంను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ పి.వెంకటయ్య విభాగ అధిపతి కావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టరన శ్రీనివాస్ ముంజుంను అభినందించారు.

# కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 9మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 21 ప్రభాతవార్త :
కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ మూడవ సంవత్సరం పరీక్షలలో 9మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో జనగామ ఏబీవీ డిగ్రీ కాలేజీ పరీక్షా కేంద్రంలో 8మంది, లక్సెటిపేట్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పరీక్షా కేంద్రం నుంచి ఒకరు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.




# పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు కదలాలి

-పీఆర్‌టియు టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



పర్వతగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త
పర్వతగిరి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమమను పురస్కరించుకొని జడ్పిఎస్ఎస్ పర్వతగిరి మోడల్ స్కూల్, ఎంపీ యూపీఎస్ దౌలత్‌నగర్ జడ్పీఎస్ఎస్ చింత నెక్కొండ, జడ్పీఎస్ఎస్ ఎనుగల్ పాఠశాలల ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం చేస్తోందని, ప్రభుత్వం విద్య వ్యవస్థను పటిష్టం చేయాలని, ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్లను నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, భూక్య రాములు, వుగ్గే రమేష్, ఎన్‌వీ రాజు, అశోక్‌రావు, నర్సింగరావు, డా.కుమారస్వామి, పాక కుమారస్వామి, వి.నరసింహస్వామి, నాగేశ్వరరావు, లక్ష్మణ, వదీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# నల్లబ్యాడ్జీలతో సెకండ్ ఏఎన్ఎంల నిరసన



పర్వతగిరి, ఆగస్టు 22, ప్రభాతవార్త
పర్వతగిరి పీహెచ్‌సీ ముందు సెకండ్ ఏఎన్ఎంలు ఏడవ రోజు సమ్మెలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతి తొలగించి తమను వెంటనే రెగ్యూలర్ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమలత, రజిత, సంపూర్ణ, శివలీల, ఉష, శ్రీలత, రాజేశ్వరి, సుమలత, కే.హేమలత, సూపర్వైజర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# రుద్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మోదక్కూరిచి ఎమ్మెల్యే

ప్రభాతవార్త- హన్మకొండ:



ఎమ్మెల్యే ప్రవాస కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తున్న తమిళనాడు రాష్ట్రం మోదక్కూరిచి ఎమ్మెల్యే డా.సి.కే సరస్వతి వికాస్ తీర్థ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు హనుమకొండలోని సుప్రసిద్ధ రుద్రేశ్వరస్వామి (1000 స్తంబాల) ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే సరస్వతికి ఆలయ పూజలు స్వాగతం పలికారు. అనంతరం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ 1000 స్తంబాల గుడిలో దాదాపు 15 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులను చేస్తుందని వారికి వివరించారు. ఆ యొక్క పనులను స్థానిక అధికారులతో కలిసి ఎమ్మెల్యే సరస్వతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు తోపువర్ల అర్చన మదుసూదన రావు, యువమోర్చ అధ్యక్షులు తీగల భరత్‌గౌడ్, అర్కియాలజీ అధికారులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసేందుకే దళితబంధు



చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త
గ్రామాల్లో ఉన్నటువంటి నిరుపేద దళితులను మరోసారి మోసం చేసేందుకే ముఖ్యమంత్రి దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టాడని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని కాల్‌నాయక్ తండా గ్రామంలో మంగళవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో వాడ వాడన ఇల్లిల్లు తిరుగుతూ యువ కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అలాగే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచాక చేపట్టబోయే అభివృద్ధి పథకాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో దళితబంధును అమలు చేసి చేతులు దులుపుకున్నారు. తీరా ఎన్నికలు సమీపించాక పథకాల పేరుతో కొత్త నాటకం ఆడుతున్నారన్నారు. దళితుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే ఒక్కొక్కరికి ఒక్కో యూనిట్‌ను కేటాయించాలన్నారు. అంతేగాక ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవోలన్ని కేవలం ఎన్నికల్లో లబ్ధికోసమే అన్నారు. ఇలాంటి మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణ పాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇందుకు యూత్ సభ్యులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోవిందు, పులుచేరు రాజేందర్, కందిక ప్రవీన్, కోల విజయ్, మైదం రాకేష్, ఎక్క విజేందర్, మంద విజయ్, లావుడ్య తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## దళిత బంధును సద్వినియోగం చేసుకోవాలి: సొసైటి చైర్మన్



నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త
దళితుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బందు పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని నెక్కొండ సొసైటి చైర్మన్ మారం రాము అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో దళితబందు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, తాటిపల్లి శివకుమార్, చెన్నకేశవరెడ్డి, రవీందర్‌రెడ్డి, వీరభద్రం, ఈదునూరి వెంకన్న, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి భరోసా బిఆర్‌టియు



నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త
మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బిఆర్‌టియు నిరంతరం పని చేస్తుందని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాదాసి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక ఆరువేల రూపాయల వేతనం ఉన్న మున్సిపల్ కార్మికులకు 16 వేల రూపాయల వేతనం పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని గతంలో మున్సిపాలిటీలో కాంట్రాక్టు వ్యవస్థ ఉంటే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్టు వ్యవస్థను తొలగించి కార్మికులే సొసైటీగా ఏర్పాడి నెల నెల వేతనాలు పొందుతున్నారని అన్నారు. కొద్దిమంది స్వప్రయోజనాల కోసం ఐక్యంగా ఉన్న కార్మికులను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారని కార్మికులు అది గమనించాలని అన్నారు. త్వరలోనే నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి బిఆర్‌టియు జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో గౌరవ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు స్థానిక మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్ల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సమ్మయ్య, అలువాల రాజు, నాయని సతీష్, బొల్లెపల్లి రాంబాబు, ఈశ్వరయ్య, సారమ్మ, విమల, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మోకుదెబ్బ నాయకుల పరామర్శ



నల్లబెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త
మండలంలోని అర్వనపల్లి శివారు బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన బొడిగె రామచంద్రు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుం బాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకుదబ్బ నల్లబెల్లి మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రాజ్‌కుమార్ మంగళవారం పరామర్శించడంతో పాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట నర్సంపేట డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పని రవీందర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చిక రవీందర్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ఏరుకొండ సదానందంగౌడ్, గాజర్ల రాజమల్లు గౌడ్, గట్టుసమ్మయ్యగౌడ్, శ్రీరామ్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, సారంగపాణి గౌడ్ తదితరులు ఉన్నారు.

## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్



నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త
ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మున్సిపాలిటీ 10 వార్డులోని వరంగల్ రోడ్డులో గల తుడుం లక్ష్మి అకాల మరణం చెందడంతో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులైన తుడుం సాగర్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబానికి ఆర్థికసాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 10 వార్డు అధ్యక్షులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, దోనాల రవి, పస్తం ఎల్లస్వామి, షేర్ల శ్రీనివాస్, పస్తం కృష్ణ, ఆవుల శ్రీకాంత్, పున్నం రాజు, గ్యారా శ్రీకాంత్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి గుండాల రాజీనామా



నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త
నర్సంపేటలో విలేకరుల సమావేశంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి డా. గుండాల మదన్ కుమార్ అను నేను రాజీనామా చేస్తున్నాని అన్నారు. తన రాజీనామాపై ఆయన మాట్లాడుతూ 2001 నుండి నేటి వరకు ఎంతో కష్ట నష్టాలకు ఓర్చుకొని శ్రమించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పట్టించుకోవడం లేదు. ఉద్యమకారులకు ఇవ్వవలసిన నామినేటెడ్ పదవులు ఇతర పార్టీల నుండి పిలిపించి వారికి ఇస్తున్నారు. ఉద్యమకారులపై 20 సం.లుగా ఉన్న కేసులు ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎత్తివేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు. రైతు బంధు పేరుతో వ్యవసాయం చేయని భూములకు పెట్టుబడి క్రింద వందల ఎకరాలు ఉన్న అగ్రకులస్తులకు, భూస్వాములకు మేలు చేస్తున్నారు. రైతు బంధు కాదు, భూస్వాముల బంధుగా చేస్తున్నారు. గృహలక్ష్మి, డబుల్ బెడ్రూమ్ము కట్టించడంలో విఫలం అయిన నర్సంపేట ఎమ్మెల్యే నర్సంపేట ప్రజలకు అన్యాయం చేశారు. ఈ కార్యక్రమంలో ద్యాగాల శ్రీనివాస్, బుల్లెట్ వెంకన్న, ఏడ చంద్రమౌళి, గుంటిక భద్రయ్య, మాసాని రమేష్, కొక్కు అశోక్, బోల స్వామి, ఒంటరి రాములు, కత్తి చందు, బస్సుకే అశోక్, గజ్జి మల్లేశం, వద్దూరి కరుణాకర్, సొరపు జిల్లా ప్రవీణ్, దబెట భరత్, తనుగుల శ్రీకాంత్, కుక్కమూడి ప్రభాకర్, నూడల రవీందర్, మల్లం రవి, గరికబోయిన కుమారస్వామి, గుంటుక కుమారస్వామి, మాదాసు రమేష్, గుంటుక శ్రీనివాస్, నరసయ్య, మట్టపల్లి రమేష్ యాదవ్, బానోతు విజయ్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఫస్ట్ ఇయర్ సిఇసి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నర్సంపేట నందు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ సిఈసి గ్రూపు యందు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. కుమారస్వామి తెలిపారు. ఈ విద్యా సంవత్సరము 2023-24 గాను ఫస్టియర్ నందు ఆసక్తి గల విద్యార్థుల నుండి (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ) నుండి దరఖాస్తు చేసుకోవలసిందిగా ఈ నెల 30వ తారీకు వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంప్రదించవల్సిన నంబర్లు 9704550191 ప్రిన్సిపాల్ తెలిపారు.

## విద్యార్థి నాయకులపై అక్రమ అరెస్టులను ఎత్తివేయాలి



నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త
విద్యార్థి నాయకులపై అక్రమ అరెస్టులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ నర్సంపేట పట్టణ కార్యదర్శి పైన గణేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం పైన గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అన్ని జిల్లాల నుండి కలెక్టరేట్ ముట్టడి చేసున్న సందర్భంలో పోలీసులు అత్యుత్సాహంతో జులుం ప్రదర్శించి విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసి తర్వాత విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేశారు. ఎన్ని నిర్బంధాలు చేసిన విద్యా రంగ సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాడుదామని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు సమస్యలను పరిష్కరించకపోగా సమస్యలను పరిష్కరించాలని అడిగినందుకు విద్యార్థులపై ఇష్టం వచ్చినట్లు జులుం ప్రదర్శించడం సరైనది కాదని అన్నారు. కావున తక్షణమే విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అన్నారునర్సంపేట పట్టణ అధ్యక్షులు కొయ్యాల మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుకిరణ్, అఖిల్, సర్వేశ్, సందీప్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భర్త తీరుపై వార్డు సభ్యుల మండిపాటు



చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త
మండలంలోని జోజిపేటనా రాయణ తండా సర్పంచ్ భర్త వ్యవహరిస్తున్న తీరు పట్ల స్థానిక వార్డు సభ్యులు మండిపడుతున్నారు. గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఉండగా అట్టి వనంలో ఐదు సంవత్సరాల నుండి మొక్కలు పెంచడం జరిగిందన్నారు. అలాంటి స్థలాన్ని సర్పంచ్ యంత్రాల సహాయంతో అన్యాయంగా చదును చేశాడన్నారు. పెంచిన మొక్కలను తొలగించి హరితహారాన్ని నష్టం చేశాడన్నారు. వార్డు సభ్యుల తీర్మాణం లేకుండా ప్రకృతి వనాన్ని ధ్వంసం చేయడం సరికాదన్నారు. దీనిపై త్వరలో నే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వార్డు సభ్యులు నాగోజు దాసయ్య, నాగోజు శోభారాణి, బాదావత్ సురేష్, స్వామి, లావుడ్య చందు, గుగులోతు కీమలు, పేర్కొన్నారు.

## పల్లె ధవఖానను పరిశీలించిన కేంద్ర సర్వీస్ బృందం



నల్లబెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త
మండలంలోని రాంపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పల్లె దావఖానను కేంద్ర శిక్షణ సర్వీస్ బృందం అధికారులు మంగళవారం పరిశీలించారు. ఉపకేంద్రంలో జరుగు తున్న వైద్య సేవల గురించి వారు అడిగి తెలుసుకున్నారు. వీరికి మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, స్థానిక వైద్యాధికారి శశికుమార్ వైద్య సేవల పట్ల వారికి తెలియజేశారు. అనంతరం సర్వీస్ బృందం గ్రామంలో పర్యటించి గ్రామీణుల జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి రంజిత్, పల్లె దావఖాన వైద్యుడు జీ.నవీన్, సిబ్బంది దామోదర్‌రెడ్డి, ఫర్వీజ్, దివ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నాగజ్యోతికి ఎన్నికల ఖర్చు కోసం రూ.1.50 లక్షలు

**నెల జీతాన్ని అందించిన రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి**
**ములుగులో ఎమ్మెల్యేగా జ్యోతక్కను గెలిపించుకుందాం**
**ఇన్నేళ్ల ములుగు అభివృద్ధికి కేసిఆర్ రుణం తీర్చుకుందాం**

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిఎం కేసిఆర్ బడే నాగజ్యోతి పేరు ప్రకటించడంతో తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పేదింటి బిడ్డ అయినందున ఆమె ఎన్నికల ఖర్చుకు తనవంతు సాయంగా నెల జీతం రూ. 1 లక్ష 50 వేల చెక్కును రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు ప్రజల ఆశీరా ్వదంతో నాగజ్యోతి ఎమ్మెల్యే అవ్వాలని ఆయన ఆకాంక్షి ంచారు. నాగజ్యోతి నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిందని, కటిక పేదరికాన్ని చూసిన ఆమె ప్రభుత్వ స్కూల్లో, హాస్టళ్లలో ఉండి ఉన్నత చదువులు చదివారని తెలిపారు. అమ్మ నాన్న కూడా లేని ఆమెకు నియోజకవర్గ ప్రజలే అమ్మానాన్నలై, అన్నాదమ్ములై, అక్కాచెల్లెళ్లయి అండగా నిలిచారని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఓ పేదింటి బిడ్డ, అందులోను మహిళ రాజకీయాల్లోకి రావడం చాలా అరుదు. కానీ బడే నాగజ్యోతి సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో కష్టపడుతున్నారని అన్నారు. కాల్వపల్లి సర్పంచ్‌గా గెలిచి ప్రతి ఒక్కరి ఇంటి బిడ్డగా పనిచేశారని తెలిపారు. ఆ తర్వాత ప్రజల



ఆశీస్సులతో తాడ్వాయి జడ్పీటీసీగా గెలిచి ప్రస్తుతం జడ్పీ చైర్మన్‌గా ప్రజలకు సేవచేస్తున్నారని సతీష రెడ్డి వివరించారు. సిఎం కేసిఆర్ ఆశీస్సులతో సర్పంచ్ నుండి జడ్పీ చైర్ పర్సన్‌గా ఎదిగిన నాగజ్యోతి ములుగు నియోజకవర్గ ప్రజలంతా అండగా ఉండి, తమ ఇంటి బిడ్డగా భావించి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు.

# కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న సీఎం కేసిఆర్

**ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కులవృత్తులను ప్రోత్సహిస్తూ సామాన్యులను సైతం ఆదుకుంటున్నారని ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో 14 కులాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా కులవృత్తుల వారు ఎన్నో ఇంబ్బందులు పడ్డారని, కులవృత్తులను ప్రోత్స హించకపోవడంతో అవి కనుమరుగయ్యాయని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం వచ్చాక కులవృ త్తులను ప్రోత్సహించేందుకు ఒక్కో లబ్ధిదారుడికి రూ. 1 లక్ష చొప్పున ఇస్తున్నారని ఆమె తెలి పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల కారణంగా ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారని అన్నారు. కేసిఆర్ కలలు కన్న బంగారు తెలంగాణ వచ్చినట్లేనని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు రూపొందించి పేద ప్రజలను ఆదుకుంటారని ఆమె తెలిపారు.



కేసిఆర్ ప్రభుత్వంలో కులవృత్తుల మీద ఆధారపడి జీవించే వివిధ కులాల వారికి ప్రోత్సహకంగా లక్ష రూపాయలు బ్యాంకు లింకేజీతో సంబంధం లేకుండా రుణాలు అందిస్తు న్నారని వివరించారు. గౌడ కులస్తుల కోసం ఈత, తాటి వనాలు నాటి, చెట్టు పన్ను మాఫీ చేయడం, చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి గాయపడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచడం జరిగిందని ఆమె తెలిపారు. చేనేత కార్మికులను ఆదుకోవడానికి పెన్షన్ ఇవ్వడం, 50 శాతం సబ్సిడీపై నూలు అందజేయడం, బ్రతుకమ్మ పండుగ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులకు చీరలు నేయడం వల్ల ఉపాధి కల్పించి ఆదుకోవడం జరుగుతుందని ఎంపీపీ తెలిపారు. యాదవులకు గొర్ల పంపిణీ, గంగపుత్రులకు, ముదిరాజులకు చేపల పంపిణీ చేపట్టి వారిని ఆర్థికంగా బలో పేతం చేయాలని కేసిఆర్ చేస్తున్న కృషి హర్షణీయమని ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడా జరగడం లేదని, ప్రజల ఆశీర్వాదంతో రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి మళ్లీ అధికారం కట్టబెడతారని, ఈ సారి బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొడుతుందని ఆమె స్పష్టం చేశా రు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రం లో లేవని ఎంపీపీ అన్నారు. ఎంపీటీసీ జన్నారపు శ్రీను, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ములుగు ఎంపీడీఓ ఇక్బాల్, సూపరిండెంట్ భాస్కర్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రజకులకు అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవడం బాధాకరం

**రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డెపల్లి సారంగపాణి**



**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ నుండి రజక సామాజిక వర్గం నుండి ఒక్క ఎమ్మెల్యే టికెట్ కూడా కేటాయించకపోవడం బాధాకరమని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డెపల్లి సారంగపాణి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్మడెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంగళవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సారంగపాణి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 26 లక్షల నుంచి 30 లక్షల వరకు రజకులు ఉన్నారని జానాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు ఐదు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే పదవులకు రజకులు పనికిరారా అని, రజక జాతిని గుర్తించకపోవడం బాధాకరమని ఆయన తెలిపారు. ఇప్పటికైనా బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రేస్ పార్టీలు జానాభా దామాషా ప్రకారం ఐదు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వైనాల సదానందం, బిక్షపతి, శ్రీను, అఖిల్ ప్రసాద్, సంతోష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖరులపై తప్పుడు ఆరోపణలు తగదు

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** జీవనోపాధి కోసం పనిచేస్తున్న తమపై కొంత మంది తప్పుడు ఆరోణలు చేస్తున్నారని, ఇది మానుకోవాలని దస్తావేజు సంఘం నాయకులు పేర్కొన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరియు దస్తావేజు లేఖరులపై ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలపై వారు స్పందించి తమ ఆవేదనను పత్రికా ముఖంగా తెలిపారు. మేము జీవనోపాధి కోసం దస్తావేజు లేఖరులుగా కొనుగోలు మరియు అమ్మకందారులకు దస్తావేజులను తయారు చేసి ఇస్తున్నామని, ఇది కేవలం తమ కుటుంబ పోషణ కోసమేనని అన్నారు. ఇప్పటికైనా తమపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు చింతనిప్పుల బిక్షపతి, బొచ్చు సుజాత, బొచ్చు సమ్మయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## నర్సాపూర్‌లో కాంగ్రేస్‌లో పలువురికి చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీతక్క**



**వెంకటాపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండలంలోని నర్సాపూర్, రామం జాపూర్ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రేస్ పార్టీలో చేరారు. నర్సాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన బుర్రి స్వామి, బుర్రి రవి, డొక్కల రామచంద్రు తో పాటు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మైస నరేష్, సుదర్శన్ తో పాటు 20 మంది నాయకులను ములుగు ఎమ్మెల్యే సీతక్క పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రామంజపూర్ గ్రామానికి చెందిన పెండల రాజు, మాదాసు కుమార స్వామి, మీసాల మని శంకర్‌లు సీతక్క సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవిచందర్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ చక్రపు శ్రీనివాస్, సర్పంచ్ రాంబాబు, నర్సాపూర్ ఉపసర్పంచ్ సాదు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్**

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ములుగు బిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బాదం ప్రవీణ్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాగజోయతి అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తూ కేసిఆర్ మరియు జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఉన్నత విద్యార్హతలు ఉండి ఉద్యమ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన ఆదివాసీ బిడ్డ నాగజ్యోతికి సిఎం కేసిఆర్ అవకాశం ఇవ్వడం హర్షణీయమని అన్నారు. జడ్పీ చైర్మన్ స్వర్గీయ కుసుమ జగదీశన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి నాగజ్యోతిని గెలిపించుకొని ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలని బాదం ప్రవీణ్ తెలిపారు. అలాగే ప్రతి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగుదామని, ప్రతి కార్యకర్త కష్టసుఖాలను పాలుపంచుకుంటూ రాబోయే ఎన్నికల్లో ప్రతి గడపకు కేసిఆర్ పథకాలను వివరించి ఓట్లు అడుగుదామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చేది సిఎం కేసిఆర్ నాయకత ్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని, ఈ సారి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ శీలం మధు, ములుగు పీఏసీఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, ములుగు మండల టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ముడతనపల్లి మోహన్, ఇంచర్ల సర్పంచ్ మోరె రాజయ్య, ములుగు మండల ఎస్టీ సెల్ ప్రసిడెంట్ రాందాస్, ఎస్సీ సెల్ ప్రసిడెంట్ వెంకటేశ్, మాదం సాగర్, ఊట్ల మోహన్, గడ్డం భద్రయ్య, కనకం లింగమూర్తి, మహ్మద్ ఖాసీం, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**విద్యార్థులు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కలిగిఉండాలి**

**మంగపేట ఆగస్టు22, ప్రభాతవార్త**

విద్యార్థులు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని మంగపేట ఎస్ఐ రవికుమార్ అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని ఎక్కటి సరోజనదేవి జూనియర్ కళాశాలలో జరిగిన కార్యాక్రమానికి ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంగపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుళ్ళ వెంకటయ్య అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమానికి మంగపేట ఎస్ఐ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు సైబర్ నేరాలు, సామాజి మాధ్యమాలలో హెరాస్‌మెంట్, ఆన్‌లైన్ బెట్టింగ్ అనేక అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఎవరైనా నమ్మకంగా మాట్లాడి మీఫోన్‌కు ఓటీపీ వస్తుందని తెలపాలని అడిగితే వారికి చెప్ప వద్దని, యూపీఐ పేమెంట్‌ల విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని అదే విధంగా ఆర్థిక పరమైన లావాదేవీల్లో సైబర్ నేరాలు జరిగినట్లైతే హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి కాల్ చేసి మీకు జరిగిన విజయాన్ని తెలపాలని విద్యార్థులకు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.



## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిని కలిసిన నాగజ్యోతి



**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి తన ఆశీస్సులు ఉంటాయని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌ను, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష రెడ్డిలతో కలిసి పూలబొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానుల సహకారంతో ముందుకు సాగుతానని నాగజ్యోతి తెలిపారు.

## అరూరి రమేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**వరంగల్ ఆగస్టు 22 ప్రభాతవార్త:**

వర్ధన్న పేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయవత్వం మూడవ సారి నియమితులైన అరూరి రమేష్‌ను ఖిలా వరంగల్ సొసైటి డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి, 43వ డివిజన్ అధ్యక్షుడు జన్ను బ ం ఁ ఞ ల ు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సన్మానం చేసి, పూలబొకే అందించి శాభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవడే పడితే వాడు శునకాలు అరిచినట్లు టికెట్ రాదని ఒక్కడూ గెలవడని మరొక్కడు ఉచిత ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందే వాళ్లకు సమాధనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ టికెట్ ప్రకటించి అందరి నోళ్ల మూయించాడని అన్నారు. టికెట్ రావడం మొదటి ఘట్టం ముగిసిందని గెలుపు రెండవ ఘట్టం మిగిలి ఉందని అందుకు వర్దన్నపేట ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో బిఆరెస్ అధికారంలోకి వస్తుందని కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి బిఆరెస్‌ను తెలంగాణలో గెలిపిస్తుందని ప్రతిపక్షం లేని విజయాన్ని తెలంగాణ ప్రజలు చూడ బోతున్నారని అన్నారు.

## కుడుముల దారెటు?

**స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సన్నాహాలు?**

**త్వరలోనే ఆత్మీయ సమ్మేళనం**

**సీనియారిటీకి దక్కని ప్రతిఫలం**

**పార్టీకి సహకరిస్తారా, విభేదిస్తారా**

**మంగపేట ఆగస్టు22, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో ఆశావాహుల్లో ఆందోళన చెందుతున్నారు. అదే క్రమంలో మంగపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ గత రెండు సంవత్సరాలుగా ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. చివరకు అధిస్టానం తాడ్వాయి మండలానికి చెందిన బడే నాగజ్యోతికి టికెట్‌ను ఇవ్వడంతో తన ఆత్మీయులు వచ్చి ఆయన్ను కలుస్తున్నారు పార్టీలో సముచిత స్థానం దక్క లేదని ఆ ఆధోళన చెందుతున్నారు. ఉన్నత చదువు, పార్టీకి విధేయుడుగా పని చేసినా ఫలితం లేదని ఈపరిణామాలపై త్వరలోనే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని ఆయన అనుకుంటున్నట్లు సమాచారం. ఆర్టీకి విధేయుడుగా ఉంటారా లేక విభేదించి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకుడు కుడుముల లక్ష్మీనారాయణ దారెటు, పార్టీలో ఉంటారా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా అన్నది మంగపేట మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి, అనుభవం లేని వారికి సీట్లు ఇచ్చుకుంటూ వెళ్లితే సీనియర్ల పరిస్థితి ఏమిటని కుడుముల లక్ష్మీనారాయణ అనుచరులు ప్రశ్నిస్తున్నారు. పార్టీకి విధేయుడుగా ఉండటమే కుడుముల తప్పా అని పార్టీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా అపార రాజకీయ అనుభవం ఉన్నా మంగపేట మండలంలో ఇతర పార్టీలకు ధీటుగా పని చేసినా ఫలితం లేదని అధిష్టానం తనను గుర్తించ లేదని కుడుముల ఆత్మీయులతో అన్నట్లు తెలుస్తుంది. అయితే త్వరలోనే కుడుముల లక్ష్మీనారాయణ మంగపేట మండలంలో ములుగు నియోజక వర్గంలోని అతని అభిమానులు, అనుచరులతో కలిసి సమాలోచనలు చేసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించే యోజనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఆసమయంలోనే తన నిర్ణయాన్ని తెలియజేయనున్నారు. మంగపేట మండలం నుండి కుడుముల ఎన్నికల్లో పోటీ చేస్తే బిఆర్ఎస్‌కు ఇక్కట్లు ఎదురవక తప్పదు అని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. మరో వారంలో కుడుముల నిర్ణయం తేలనుంది.

## సీఎం ప్రకటన సరైంది కాదు

**- ఐజేయూ, టీయూడబ్ల్యూజే**




**ప్రభాతవార్త- హన్మకొండ:**

జర్నలిస్టులకు త్వర్లో ఇళ్ల స్థలాలు పంపిణి చేస్తామని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ప్రెస్‌మీట్‌లో ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని అయితే ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు ఇస్తున్న మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్టులకు ఇళ్ల స్థలలు ఇచ్చేది లేదని ప్రకటించడం మాత్రం ఏ విధంగాపూ సమర్ధనీయం కాదని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) అధ్యక్ష, కార్యదర్శులు కే.శ్రీనివాస్‌రెడ్డి, వై.నరేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగునూరి శేఖర్, కే.విరాహత్‌అలీలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీడియాలో అవాస్తవ కథనాలు వస్తే వివరణ ఇవ్వడం, ఖండించడం, ఇంకా కాదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాడానికి ప్రభుత్వానికి హక్కు ఉంటుంది. కానీ ఆ మీడియా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వ సౌకర్యాలను ఇవ్వమోమని చెప్పడం సబబుకాదని వారు సూచించారు. మీడియా సంస్థలో ఎడిటోరియల్ పాలసికి జర్నలిస్టులను జవాబుదారీ చేయడం అసంబద్ధమని వారు పేర్కొన్నారు. శాసన సభ సమావేశాల్లో ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపుతున్నందుకు గాను ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల జీత భత్యాలను సౌకర్యాలను, నియోజకవర్గ అభివృద్ధి నిధులను నిలిపి వేస్తున్నారా అని వారు ప్రశ్నించారు. లోపాలను ఎత్తి చూపే మీడియా సంస్థల పట్ల ఇలాంటి వైఖరి అనుసరించడం సమంజసం కాదని, ప్రభుత్వం ముఖ్యమంత్రి అందరిని సమదృష్టితో చూసినప్పుడే గౌరవంగా హుందాగా ఉంటుందని అన్నారు.

## సమ్మెకు మద్దతు ఇవ్వాలంటూ ఏఎన్ఎంల వినతి



**చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

సమ్మెకు మద్దతు తెలుపాలంటూ ఏఎన్ఎంలు మంగళవారం నర్సంపేట డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్‌కు వినతిపత్రం అందించారు. ఉద్యోగాలు క్రమబద్దీకరించాలని పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ వైద్య ఆరోగ్యశాఖలో రెండవ ఏఎన్ఎంలు ఈ నెల 16 నుండి నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఏఎన్ఎంలు మంగళవారం ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకొని ఉప వైద్యాధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సమ్మెలో ఉంటే తమ పనులను ఇతర సిబ్బందితో చేయించడం సరికాదన్నారు. ఏళ్ల తరబడిగా కాంట్రాక్టు విధానంలో పనిచేస్తుంటే తమను మాత్రం ప్రభుత్వం రెగ్యూలర్ చేయడం లేదన్నారు. తమ సమ్మెకు సహకరించాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు రాజకుమారి, మంజుల, సునిత, రమ, పుష్ప, కవిత, పుష్పలీల, సుద, లలిత, శాంతి తదితరులు ఉన్నారు.

## బిఎల్‌వో విధులు నిర్వహించలేమంటూ అంగన్వాడీల వినతి



**చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

రెవిన్యూ శాఖకు సంబంధించిన బీఎల్‌వోల నిధులు తాము నిర్వహించలేమంటూ అంగన్‌వాడి టీచర్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ ఫణికుమార్‌కు అంగన్‌వాడీ టీచర్ల వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖలో ఇప్పటికే ఎన్నో రకాల పథకాలు వస్తున్నాయన్నారు. తమ పనులు తామే పూర్తి స్థాయిలో చేయలేకపోతున్నామన్నారు. పని ఒత్తిడితో ఇబ్బంది అవుతుందన్నారు. అలాంటిది ఓటరు నమోదు ప్రక్రియ తమకు అప్పగించడం సరికాదన్నారు. ఇట్టి విదుల నుండి తమకు విముక్తి కల్పించాలంటూ వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, పుష్పలత, హేమలత, సంధ్యారాణి, రమాదేవి, రాధిక, రజిత, మంజుల, తదితరులు ఉన్నారు.

## పశుగ్రాసంపై అవగాహన

**తరిగొప్పుల, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మాన్‌సింగ్ తండా గ్రామంలో మంగళవారం లోడిసాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ వారి సహకారంతో లోడి డైరెక్టర్ ఇన్నారెడ్డి ఆదేశానుసారం రైతులకు, మహిళలకు గడ్డివిత్తనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.బాలశౌరి పాల్గొని మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతోపాటు అదనపు ఆదాయంకోసం పాడిపరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి సబ్సిడీ, పశువ్యాధులకు వ్యాక్సిన్‌లను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ రైతు పదిగుంటల చొప్పున పశుగ్రాసం వేసుకుని గడ్డిపశువులకు వేయడం ద్వారా పాలుదిగుబడి పెరగడంతోపాటు పాలలో వెన్నశాతం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నంద్యానాయక్, మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం, వార్డుసభ్యులు కాయిత సంపత్, ఫీల్డ్ స్టాఫ్ కనకం రవీందర్, భూక్య బిచ్చ, ముడావత్ తిరుమల, రమేష్ పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలో విస్తృతస్థాయి సమావేశాలు

### పాల్గొన్న యూపీ ఎమ్మెల్యే సంజీవ్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

ఎమ్మెల్యే ప్రవాస కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి విచ్చేసిన ఉత్తర ప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ శాసనసభ సభ్యులు సంజీవ్ అగర్వాల్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 3వ రోజు తూర్పు నియోజకవర్గం ఓసిటీలోని బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 18,19,20,21 డివిజన్లలో ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ శాసనసభ సభ్యులు సంజీవ్ అగర్వాల్‌తో కలిసి ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు అవలంబిస్తున్న పథకాలను గురించి ప్రతి ఒక్కరికి వివరించాల్సిన అవసరం ఉందని అలాగే బీజేపి ముఖ్య నాయకులు కార్యకర్తలకు రాబోయే ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కష్టపడి అభ్యర్థులను గెలిపించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, బీజేపి నాయకులు, వన్నాల వెంకటరమణ, రంజిత్, రఘునారెడ్డి, కొమ్మాకులనాగరాజు, గోవింద్ సింగ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## బల్దియా కమిషనర్‌ను కలిసిన ట్రాఫిక్ ఏ.సి.పి

**వరంగల్ క్రైం, పోచమ్మమైదాన్ ఆగష్టు 22 ప్రభాతవార్త:**
వరంగల్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏ.సి.పి)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం.భోజరాజు మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నగరంలోని ట్రాఫిక్ నియమాలపై పార్కింగ్ ఏర్పాట్లపై కరెంట్ స్తంబాలు, ఫుట్ పాత్ పలు అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌ను కలిసిన వారిలో వరంగల్ ట్రాఫిక్ సి.ఐ పి.వెంకన్న, ఎస్.ఐ.రణధీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## సహపంక్తి భోజనంలో ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్

### డివిజన్ స్థాయి కార్యకర్తలతో ముఖ్య సమావేశం
### బిజెపి గెలుపు కోసం సంయుక్త పోరాటం అవసరం



**వరంగల్ ఆగష్టు 22 ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గం ఈనెల 20 నుండి ఎనిమిది రోజుల పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సంపర్క్ సే సమర్దన్ కార్యక్రమం మంగళవారంతో మూడో రోజుకు చేరింది. తూర్పు నియోజకవర్గ కన్వీనర్ అధ్యక్షతన 18,19, 20, 21 డివిజన్ల సమావేశం ఓసిటి ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బరేలి నియోజకవర్గం శాసనసభ్యులు సంజీవ్ అగర్వాల్ పాల్గొని కార్యకర్తలకు దశ దిశ నిర్దేశం చేశారు. అనంతరం వారితో సమావేశాలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబ నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, వారి ఇంటి మనిషి అని చెప్పుకునే నరేందర్‌కు టికెట్ అని తెలిసిన వెంటనే కమలం జెండా ఖాయమని ప్రజలు భావిస్తున్నారని, కేటీఆర్‌కు బినామీగా ఉంటూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జా మాఫియాతో సూట్ కేసులు మోసుకుపోయే పనికి స్వస్తి పలికే రోజులు దగ్గర్లోని ఉన్నాయని అన్నారు. మరో మారు మోసపోయే ప్రజలు వరంగల్ వాసులు కారని ఉద్యమాన్ని ఊపిరి పుచ్చుకొని బిఆర్ఎస్ ను బొంద పెట్టడానికి కంకణం కట్టుకున్నారుని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 నూతన కమిటీ ఎన్నిక




**వరంగల్ ఆగష్టు 22 ప్రభాతవార్త:**
తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ సభాధ్యక్షుడిగా ముఖ్య అతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మంగళవారం జరిగిన సమావేశంలో వారు ప్రకటించారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడిగా పాతూరి రాజిరెడ్డిని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎల్ల స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీనివాస శర్మ, ట్రెజరర్‌గా బుచ్చిరెడ్డి మహిళా కార్యదర్శిగా శోభారాణి అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జాటోత్ రమేష్ నాయక్ ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ రంజిత్ శర్మ, నరేష్, శ్రీనివాస్, మహిళా జాయింట్ సెక్రటరీగా మమత, జాయింట్ సెక్రటరీలుగా డి.శ్రీనివాస్, నాగరాజు, లక్ష్మి, రజితలను తదితరులను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నుకోబడిన పాతూరి రాజిరెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఉన్న నూతన గెజిటెడ్ అధ్యాపకుల సమస్యల సాధన కోసం తనవంతుగా నిరంతరం కృషి చేస్తూ, సంఘ బలోపేతానికి అందరి సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన వరంగల్ జిల్లా అధ్యాపక మిత్రులందరికీ అదేవిధంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనిల్, సదాశివుడు, మహబూబాబాద్ జల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, మహిళా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా బహుకరణ

**జఫర్‌గడ్, ఆగష్టు 22 ప్రభాతవార్త :**
మండలకేంద్రమైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1990-91 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు రూ.9వేల విలువైన బీరువాను మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలకు పూర్వ విద్యార్థులు బీరువాను అందచేయడం అభినందనీయం అన్నారు. పాఠశాల అభివృద్ధి విషయంలో ప్రతీ ఒక్కరు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి.కృష్ణ జ్యోతి, రవి రేపూరి రమేష్, రాచమల్ల నరేందర్, సిహెచ్.అశోక్, చెన్నయ్య, ఈగ గణేష్, ఉపాధ్యాయులు, వేణుగోపాల్, ప్రతాపరెడ్డి, సుస్మిత, శ్రీలత పాల్గొన్నారు.



## ఎఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### ప్రాణలకు తెగించి విధులు నిర్వహించిన ఎఎన్ఎంలు
### ఎఎన్ఎంలపై నిర్లక్ష్యం వహించడం రాష్ట్ర ప్రభుత్వంకు తగదు
### కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ



**వరంగల్ ఆగష్టు 22 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులర్‌గా చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎంత మొరపెట్టుకున్న ప్రభుత్వం స్పందించక పోవడంతో వరంగల్ తూర్పులో సమ్మె చేస్తున్న ఎఎన్ఎంలకు మద్దతుగా మంగళవారం సమ్మెలో కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావులు పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్నా ప్రభుత్వం వాళ్ల సర్వీస్‌ని క్రమబద్ధీకరించడం లేదని కనీసం ఇప్పటి వరకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేక వచ్చే శాలరీ కూడా తక్కువ బేసిక్‌పే కూడా ఇప్పటివరకు రాలేదని అన్నారు. కరోనా టైంలో ప్రాణాలకు తెగించి డ్యూటీ చేసారని రెగ్యులర్ ఎంప్లాయిస్ కంటే అన్ని విధాలుగా ఎక్కువ వర్క్ చేసినవారిపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని వారి సమస్యలపై ఏరోజు ప్రభుత్వం స్పందించ లేదని అన్నారు. ప్రభుత్వానికి పని చేయించు కోవడం ఒకటే తెలుసని వారి సమస్యలను తీర్చాలని ఆలోచన మాత్రమే ఎవరికీ లేదని ప్రభుత్వం వారికి ఎలాంటి న్యాయం చేయట్లేదని ఇప్పుడు నోటిఫికేషన్ విడుదల చేసి రెగ్యులర్ జాబ్స్‌కి సర్వీసు కంప్యూటర్‌లో ఉంటుందని కంప్యూటర్ ఎలా ఉంటుందో ఆ మౌస్ ఎలా మూవ్ చేయాలో కూడా తెలవని దాదాపుగా అందరికీ 50 ప్లస్‌లో ఉండడం వాళ్ళు ఎగ్జామ్‌కి ఎలిజిబుల్ కాదు వారు ఒక 15 రోజుల ముందు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని అన్నారు. అధికారులకి ఎలాంటి ఫీడ్‌బ్యాక్ రాకపోవడంతో 15 రోజుల తర్వాత సమ్మెకు కూర్చోవడం జరిగిందని తెలిపారు. వీరు చదివిన చదువుకి చేసే ఉద్యోగానికి సంబంధమే లేక వారి తోటి ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించు కుంటుంది కానీ వారి డిమాండ్లను పరిష్కరించలేక పోతుందని ఇది అధికార ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొండ అభిమానులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు

**నడికూడ,ప్రభాతవార్త:**
కేవిఆర్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో మహిళ స్వయం ఉపాధికి నడికూడ మండలంలోని గ్రామాలలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ముస్త్యాలపల్లి, చౌటుపర్తి గ్రామాలలో శిక్షణ తీసుకున్న మహిళలు మంగళవారం నాటికి శిక్షణ ముగుస్తున్నందున ఈ అవకాశం కల్పించిన గ్రామ సర్పంచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా సర్పంచ్‌లు బొట్ల సంధ్యరవి, కృష్ణమూర్తి, కుట్టుమిషన్ శిక్షణ ఇంచార్జ్ రామంచ రాజుకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాలలో మహిళలకు శిక్షణతో పాటు భోజన వసతి కూడా ఏర్పాటు చేసినందుకు కేవిఆర్ ట్రస్టు వారికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంలో కాకతీయ మెగా ఎక్స్‌టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ నిర్వాహకురాలు శ్రీదేవి, మానస మహిళలు పాల్గొన్నారు.




## నియోజకవర్గ ప్రజల గురించి చనిపోతా..

**- బోరున ఏడ్చిన ఎమ్మెల్యే రాజయ్య**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యానికి చేరుకున్న రాజయ్యకు మంగళవారం పార్టీ శ్రేణులు బాధాతప్త హృదయాలతో స్వాగతం పలికారు. కార్యకర్తలను చూసిన ఎమ్మెల్యే రాజయ్య బోరున విలపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గీసిన గీతను దాటేది లేదని కార్యకర్తలకు సూచించారు. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి నుంచి కేసీఆర్‌కు వీర విధేయుడుగా ఉన్నానని తెలిపారు. 15సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న తాను అధికర కాంగ్రెస్‌పార్టీలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచానని రానున్న రోజుల్లో తనకు తగిన ప్రాధాన్యత కల్పిస్తానని సీఎం కేసీఆర్ చెప్పడం జరిగిందన్నారు. దళితబంధుకు 1100మందికి వచ్చేవిధంగా సీఎంకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల మధ్య తన జీవితమని, వారికోసం చనిపోతానని భావోద్వేగతంతో మాట్లాడారు. అనంతరం బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బోరున విలపించారు.

## మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మ దగ్ధం



**తరిగొప్పుల, ఆగస్టు 22 ప్రభాతవార్త :** ఆర్థికశాఖమంత్రి హరీష్‌రావుపై వ్యక్తిగత విమర్శలు చేసిన మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను మండలకేంద్రంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశానుసారం మంగళవారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా బారాస మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ మైనంపల్లి చరిత్ర ఏంటో రాష్ట్ర ప్రజలకు తెలుసునని, స్థాయి ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని, హరీష్‌రావును విమర్శించే అర్హత ఆయనకు లేదన్నారు. అదేవిధంగా నియోజకవర్గం మొత్తం ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ముద్దసాని వెంకట్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య, వంగ రామరాజు, అర్జుల సుధాకర్‌రెడ్డి, చెన్నూరి సంజీవులు, అంకం రాజారాం, మాజీవైస్ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి, తాళ్లపల్లి పోచయ్య, తుపాకుల సత్తయ్య, సుంకరి రవి, యూత్ అధ్యక్షుడు మల్యాల సుధీర్, ఖాతా టోని, సిద్దిని మైపాల్, సుంకరి సారయ్య, ఎడ్లబాబు, దయాకర్, యాటెల్లి ఉప్పలయ్య, జైపాల్‌రెడ్డి, రమేష్, గౌస్, వంగ భీమయ్య, కలకుంట్ల వెంకటయ్య, మాటూరి రమేష్, పుప్పాల వెంకటేశ్వర్లు, సాయిల్లరాజు, మాటూరి రమేష్ పాల్గొన్నారు.

## వర్ధన్ అనాథ ఆశ్రమానికి మూడులక్షల విరాళం అందచేసిన ఉట్ల సంధ్య శ్రీనికేతన్‌రెడ్డి



**జనగామ కల్చరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం వర్ధన్ అనాథ ఆశ్రమానికి దాతలు ఉట్ల సంధ్య శ్రీ నికేతన్‌రెడ్డి రూ.3లక్షలు విరాళంగా, రూ.30వేలు విలువైన నిత్యావసర సరుకులు, దుస్తులు సేవాసమితి ద్వారా వర్ధన్ అనాథ ఆశ్రమానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్, పకీరుయాదగిరిరెడ్డి, పకీర్ వెంకటరమణారెడ్డి, ఉట్ల శరణ్య ఉదయ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సేవాసమితి ప్రదానకార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే వివేకానందుని స్ఫూర్తితో దీనులు, అభాగ్యులు, అనాథలలో భగవంతుడిని చూసి వారి సేవచేయడం పరామత్మ సేవగా భావించాలని తెలియచేశారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం సీఎం కేసీఆర్ కృషి

**-మంత్రి దయాకర్‌రావు**

**పాలకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ముస్లిం మైనార్టీ కులాల ఆర్థికసహాయం లక్ష రూపాయల పథకం కింద నియోజకవర్గానికి సంబంధించిన పదిమంది లబ్ధిదారులకు మంత్రి దయాకర్‌రావు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే ఈ లక్షరూపాయల ఆర్థికసహాయం పథకం మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసిని, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి, డీపీవో రంగాచారి, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కురుమల ద్రోహి ముఖ్యమంత్రి కేసీఆర్

**– రాష్ట్రంలో ఏ ఒక్క కురుమకు దక్కని ఎమ్మెల్యే టికెట్**

**జనగామ, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏ ఒక్క కురుమకు కూడా ఎమ్మెల్యే టికెట్ దక్కలేదని, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక జనాభా కురుమ కులస్తులని జనగామ జిలా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచరాములు అన్నారు. జనగామ పట్టణంలో కురుమసంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయమల్లేశ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కంచరాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కులాల వారిగా చూసుకుంటే అత్యధిక జనాభా ఉన్న కురుమలకు ఒక్కసీటుకూడా కేటాయించడం కేసీఆర్ దొర అహంకారానికి నిదర్శనం పట్టేలా ఉందన్నారు. కేసీఆర్‌కు కురుమలు అంటే లెక్కలేదని, ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీలో ఉంటున్న కురుమసంఘం నాయకులు ముందు గ్రామస్థాయిలో మార్పు రావాలని, మన కులాన్ని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీని విడనాడాలని, బీఆర్ఎస్‌పార్టీకి కురుమలు ఎవరు ఓటు వేయవద్దని, రాష్ట్రంలోని కురుమలందరు మూకుమ్మడిగా రాజీనామాలు చేయాలన్నారు. ఉద్యమ సమయంలో కురుమ కులస్తులు చేసిన ఉద్యమం ఎంతో గొప్పదని, ప్రతీ గ్రామం నుంచి కురుమ సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్రంకోసం పోరాడి సాధించుకున్నారనే విషయం గుర్తుచేశారు. కురుమ కులస్తులు తెలంగాణ ఉద్యమ సమయంలో రోడ్లెక్కి ధర్నాచేసి తెలంగాణ సాధించుకుంటే ఈరోజు పదవులు మాత్రం కేసీఆర్ కుటుంబానికి చెందాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కురుమసంఘం ఉపాధ్యక్షుడు, లీగల్‌సెల్ నాయకులు ఆలేటి సిద్ధిరాములు, జనగామ జిల్లా కురుమసంఘం ఉపాధ్యక్షులు మోటె శ్రీనివాస్, కురుమసంఘం జిల్లా సహాయ కార్యదర్శులునోముల సోమయ్య,బోరెల్లి సిద్దులు, పిక్క బీరప్ప, దేవరసత్తయ్య, మోటె మల్లేశం పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పార్టీతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయి

**-అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా**

**- కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హయంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి రాజీవ్ చౌరస్తా మీదుగా రెడ్డిగార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన మండలపార్టీ విస్తృతస్థాయి సమావేశానికి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు



గిరగాని కుమారస్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఝాన్సీ రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఆమె చెప్పారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు ప్రతీ కార్యకర్త సైనికునివలె పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని దయాకర్‌రావును ఈ ప్రాంత ప్రజలు నమ్మి మోసపోయారని ఆమె అన్నారు. రాబోయే ఎన్నికల్లో అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని విద్య, వైద్య రంగంలో ముందు ఉంచుతానని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషిచేయాలని ఆమె చెప్పారు. సమావేశంలో పీసీసీ మెంబర్ డా.లక్ష్మీనారాయణ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సర్పంచ్‌లు బక్క పుల్లయ్య, జలగం నాగభూషణం, గిరగాని హేమలత, ఎంపీటీసీలు పుష్పలీల, మానస, భాస్కర్, నాయకులు రఘు, మల్లారెడ్డి, జలగం కుమార్, మహేందర్, భార్గవ్, హరీష్, భాస్కర్, శ్రీరాములు, మణెమ్మ, ఎల్లయ్య, రమేష్, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ఇందిరానగర్‌లో ఇటీవల మరణించిన రేబర్తి పోషయ్య కుటుంబాన్ని బచ్చన్నపేట గ్రామసర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి మంగళవారం పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు జంధ్యాల ఉపేందర్, కవ్వం కరుణాకర్‌రెడ్డి, కక్కెర్ల విజయ్, నాయకులు అల్వాల ఎల్లయ్య, గంధమల్ల ఇస్తారి, బావండ్లపల్లి యాదగిరి, గంధమల్ల కిష్టయ్య, కర్రె యాదగిరి పాల్గొన్నారు.



## మంత్రి సమక్షంలో కార్తికేయ జన్మదిన వేడుకలు

**దేవరుప్పుల, ఆగస్టు 22 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి, బీఆర్ఎస్‌పార్టీ మండల నాయకులు ఏల సోమసుందర్ కుమారుడు కార్తికేయ జన్మదిన వేడుకలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో ఘనంగా సోమసుందర్ స్వగృహంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏల యాదగిరి, దయాకర్‌గౌడ్,సుందర్‌రాంరెడ్డి, చింతరవి, బుక్కరాములు, పార్టీ శ్రేణులు కార్తికేయకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## సెప్టెంబరు 4న వల్మిడికి సీఎంకేసీఆర్ రాక

**పాలకుర్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** సెప్టెంబరు 1నుంచి 4వ తేదీ వరకు నాలుగురోజుల పాటు వన్ వీధిలో శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నాల్గున వల్మిడికి రానున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మంగళవారం మండలంలోని వల్మిడి గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ వల్మిడి గ్రామంలో ఆయన నివసించిన మునుల గుట్ట పక్కనే గల రాముడు నడయాడిన గుట్టమీద శ్రీ సీతారామచంద్ర స్వామివారి విగ్రహాల పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా, అంగరంగ వైభవంగా జరుగనుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వాముల వారి విగ్రహాల పునః ప్రతిష్ఠాపన జరగనుండగా, అత్యద్భుతంగా తీర్చిదిద్దిన కొత్తగా నిర్మించిన దేవాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. సెప్టెంబరు 1 నుంచి 4వ తేదీ వరకు నాలుగురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలపై ప్రత్యేకంగా రూపొంఇంచిన ఆరు ప్రచార రథాలతో ఆడియో, వీడియోలతో విస్తృతంగా ప్రచారం చేస్తూ అందరికి ఆహ్వానం పలుకాలని అన్నారు. వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా భక్తులకు సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ సీతారాం, ఏసీపీ సురేష్‌కుమార్, ఆర్‌టీసీ పంచాయతీరాజ్, దేవాదాయ, డీఆర్‌డీవో వంటి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా కమిషన్ల ప్రభుత్వం

– కర్ణాటక ఎమ్మెల్యే సిద్దు సవాడి

**బచ్చన్నపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** కేసీఆర్ ప్రభుత్వం కమిషన్లు తీసుకునే ప్రభుత్వమే తప్ప హామీల అమలులో పూర్తిగా విఫలమైందని కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే సిద్దు సవాడి అన్నారు. మంగళవారం మండలకేంద్రం లో ప్రవాస్ యోజనలో భాగంగా బచ్చన్నపేటకు విచ్చేసి ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు కేసీఆర్ డబుల్ బెడ్‌రూంలు పెన్షన్లు పెంచుతా మని చెప్పి నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మళ్లీ అబద్దపు హామీలు ఇస్తూ ఎలక్షన్ లోకి వస్తున్నాడని, ఇలాంటి అబద్దపు మాటలు మోసపూరిత మాటలకు ప్రజలు మోసపోవద్దని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దేశంలో ఎన్నో అల్లర్లు జరిగాయని, బాంబు పేలుళ్లుజరిగాయి కానీ నరేంద్రమోడీ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, కేవీఎల్ఎన్.రెడ్డి, ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, సోమిరెడ్డి, చంద్రమౌళి, నాగేష్, నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత గన్‌పౌడర్ స్వాధీనం



**తరిగొప్పుల, ఆగస్టు 22 ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా క్వారీలో పేలుడుకు వినియోగించే గన్‌పౌడర్ తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నాగబాబు మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మండలంలోని అంకుషాపూర్ పరిధిలోని మాన్‌సింగ్ తండా శివారులో వాహనాల తనిఖీ చేపడుతుండగా హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పురుకు చెందిన పల్లెపు నాగరాజు, పల్లపు సమ్మయ్య జనగామ జిల్లా చిల్పూర్ మండలం లింగంపల్లికి చెందిన సూర సారయ్య, చిల్పూరు మండలం లింగంపల్లి శివారు కొమ్ముగుంటకు చెందిన బొమ్మరాజులు మహీంద్రా మాక్సీమో ప్యాసింజర్ ఆటోలో క్వారీలో ఉపయోగించే కిలోల గన్‌పౌడర్ భువనగిరి జిల్లా నుంచి మండలానికి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్దనుంచి 480కిలోల గన్‌పౌడర్ పట్టుబడినట్లు తెలిపారు. దీంతో సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు. ఒక ద్విచక్రవాహనం మహేంద్ర మాక్సీ మో వాహనాని సీజ్‌చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలి



**జనగామ టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా గత పదిహేడు రోజులుగా రెండవ ఏఎన్ఎంలు తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ తమను రెగ్యులరైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిలబడి నిరాహారదీక్షలు, ధర్నాలు చేయడం జరుగుతుందని, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి మంగళవారం సమ్మెకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వారిని ఈ రోజువరకు కూడా పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని, కరోనా సమయంలో తమ ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలను కాపాడిన చరిత్ర రెండ ఏఎన్ఎంలకు ఉందని, వారుకోతున్న కోరిక పూర్తిగా న్యాయమైనదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని ఇబ్బందులకు గురిచేయకుండా తక్షణమే రెగ్యులరైజ్‌చేసి సమ్మె విరమింప చేయించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటీయూసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందన్నారు. సమస్య పరిష్కారం జరిగేంత వరకు పోరాటంలో కార్మికులందరిని సమైక్యపరిచి సమ్మె పోరాటం ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు ఎల్.వనజ, కవిత, సునీత, రేఖ, వనజ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## హెర్బల్ లైఫ్ న్యూట్రీషియన్ సెంటర్ ప్రారంభించిన మంత్రి



**దేవరుప్పుల, ఆగస్టు 22 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండలకేంద్రంలో హెర్బల్ న్యూట్రిషియన్ ప్రొడక్ట్ సెంటర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెర్బల్ ప్రొడక్ట్స్ ఉత్పత్తులలో పోషకాలు, విటమిన్లు అధికసంఖ్యలో ఉంటాయని, హెర్బల్ వాడకంవల్ల రోగనిరోధక శక్తిపెరిగి ఆరోగ్యవంతులుగా ఉంటారని, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, మండలపార్టీ కార్యదర్శి చింతరవి, జిల్లానాయకులు పల్లసుందర్‌రాంరెడ్డి, నాయకులు ఏల సోమసుందర్, ఒడపల్లి రవీందర్, నవీన్, మహేష్, సోమయ్య,గుండె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడియంను అధికమెజార్టీతో గెలిపిస్తాం



**చిల్పూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీటు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ఖరారు చేసిన సందర్భంగా చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్ల గ్రామంలో కడియం యువసేన నాయకుడు మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్‌గౌడ్ ఆధ్వర్యంలో డీజేపాటలతో అంగరంగ వైభవంగా కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం రాందాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం అని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లపు ఐలయ్య, నరేంద్రల జగయ్య, ఉడుత వేణు, మోతెరాజు, కొయ్యడ శ్రీధర్, పంగ సాంబరాజు, కడియం యువసేన నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఓటు చాలా విలువైనది..

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం భారత ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఆర్డీవో ఘన్‌పూర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ వెంకటేశ్వర్లు డివిజన్ కేంద్రంలోని విద్యాజ్యోతి డిగ్రీ కళాశాలలో వయోవృద్ధులచే యువ ఓటర్లకు ప్రజాస్వామ్య వ్యవస్థ నందు ఓటుహక్కు ప్రాముఖ్యత ఓటింగ్ విధానం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డు ఉద్యోగులకు వయోవృద్ధులకు విద్యాజ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ తన అనుభవంలోని అమూల్యమైన సందేశాన్ని యువ ఓటర్లకు అందించారు. ప్రతీ ఒక్కరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు తహసీల్దార్ వెంకటేశ్వర్లును శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ అర్జున్, రవీందర్, బూత్‌లెవల్ ఆఫీసర్లు, విద్యాజ్యోతి ఫాదర్ థామస్, సూపర్‌వైజర్ సంధ్యారాణి, రిటైర్డు ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ ఎండి.దస్తగిరి, సెక్రటరీ భిక్షపతి, యంజాల ప్రభాకర్, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ యువాని, సెక్రటరీ నిర్మల, చైర్‌పర్సన్ మధు, విద్యార్థిని విద్యార్థులు వయోవృద్ధులు పాల్గొన్నారు.



# పాలకుర్తి వార్త

## హరీష్‌రావుపై విమర్శలు చేస్తే సహించేది లేదు



**బచ్చన్నపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** నిరంతరం ప్రజల గురించి ఆలోచించే మంత్రి హరీష్‌రావుపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ బచ్చన్నపేట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి మండిపడ్డారు. మంత్రి హరీష్‌రావుపై మైనంపల్లి చేసిన విమర్శలకు నిరసనగా మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో మైనంపల్లి దిష్టిబొమ్మను దగ్ధంచేసి మాట్లాడారు. సొంత పార్టీలో ఉంటూ విమర్శలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణకోసం పదవులను కూడా పక్కన పెట్టిన చరిత్ర హరీష్‌రావుదని, కాంగ్రెస్, బీజేపీతో కుమ్మక్కై హరీష్‌రావుపై విమర్శలు చేస్తున్నాడని, మంత్రి హరీష్‌రావుకు రాజకీయంగా ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక విమర్శలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఇకముందు ఇలాంటి విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్యగౌడ్, నర్సిరెడ్డి, కరికె కర్ణాకర్, కనకయ్య, అజీమ్, మహేందర్‌రెడ్డి, కిష్టయ్య, రాజనర్సు, ఫిరోజ్, సుధాకర్‌రెడ్డి అంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి వృద్ధుడి ఆత్మహత్య



**రఘునాథపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** జీవితంపై విరక్తిచెంది ఓ వృద్ధుడు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అశ్వరావుపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఒరికుప్పల యాదగిరి(70) వ్యవసాయ చేసుకుంటు జీవనం సాగిస్తూ తనకున్న నాలుగు ఎకరాలలో పత్తిపంటను సాగుచేశాడు. ఇదే క్రమంలో యాదగిరి అనారోగ్యానికి గురై మందులు వాడుతున్నాడని, దీనికి తోడు పంటసాగు సమయంలో కొద్దిపాటి అప్పుల విషయంలో తరుచు భార్యతో గొడవపడి పురుగుల మందుతాగి చనిపోతానని బెదిరించేవాడని, గత రెండురోజుల నుంచి పత్తిచేను కలుపాలని తన భార్య ఎల్లమ్మకు చెప్పిన కూడా వినిపించుకోకుండా ఇతరుల వ్యవసాయ పనులకు వెళ్లుతుండగా ఇద్దరి మధ్య గొడవ జరగడంతో యాదగిరి ఇంట్లో పురుగుల మందుతాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడని తెలిపారు. స్థానికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

**బచ్చన్నపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** మండలకేంద్రంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు బచ్చన్నపేట కో ఇన్‌చార్జి అల్వాల నర్సింగరావు మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి కొంపెల్లి అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగలంతా ఏకతాటిపైకి వచ్చి వర్గీకరణ లక్ష్యసాధనలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. కమిటీ నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని, ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో సేవకులంతా సమిదల్లాగా పోరాటం చేయాలని ప్రతీ ఒక్కరూ వారి వారి గ్రామాలలో కమిటీలు వేసి మన ఐక్యతను చాటాలని మనలను మోసం చేస్తున్న ప్రభుత్వాలను ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజ శేఖర్, ఎంఎస్పీ మండల నాయకులు అల్వాల రాజు, ఎమ్మార్పీఎస్ అనిలన, సీనియర్‌నాయకులు నల్ల అంజయ్య, మాసీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారు. పట్టణ అధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు రమేష్ పాల్గొన్నారు.




# నియోజక వర్గంను మరింత అభివృద్ధి చేస్తా

**సీటు కేటాయించినందుకు సీఎంకు కృతజ్ఞతలు**

**మూడో సారి సీఎం కేసిఆర్**

**విలేకరుల సమావేశంలో గండ్ర దంపతులు**



భూపాలపల్లి/భూపాలపల్లి రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త

సీఎం కేసిఆర్ తమపై ఎంతో నమ్మకంతో భూపాలపల్లి అసెంబ్లీ సీటు కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గంను ఇప్పటి వరకు ఎంతో అభివృద్ధి చేయటం జరిగిందని, మరింత అభివృద్ధి చేయటం కోసం సీఎం కేసిఆర్ మరో అవకాశం కల్పించటం జరిగిందని అన్నారు. గతంలో గ్రామంగా ఉన్న భూపాలపల్లిని గత శాసనసభ్యులు సిరికొండ మదుసూదనాచారి హయాంలో ప్రస్తుతం తన హయాంలో ఎంతో అభివృద్ధి చేయటం జరిగిందని అన్నారు. ఇందుకు పార్టీ కార్వనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్, మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో జిల్లాను అభివృద్ధి చేయటం జరిగిందని వెల్లడించారు. నా ఎన్నికకు మాజీ సభాపతి సిరికొండ మదుసూదనాచారి సహకరిస్తారని ఆశిస్తున్నానని, మా అందరిది ఒకే కుటుంబం అని, మా నాయకుడు కేసిఆర్ అని అన్నారు. మూడో సారి కేసిఆర్‌ను సీఎంను చేయటం కోసం అందరం కలసి నడుద్దామని అన్నారు. మూడో సారి 100 పై చిలుకు సీట్లతో బిఆర్ఎస్ అధికారంలోకి రావటం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్‌ను వెనక్కి నెట్టి బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాశక్తి, బలం పార్టీ నాయకులు, కార్యకర్తలే అని రానున్న ఎన్నికల్లో భూపాలపల్లి సీటును బిఆర్ఎస్ గెలిస్తుందని ప్రకటించారు. ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ఏక కాలంలో 115 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించటం గొప్ప విషయమని, రానున్న రోజులలో 100 సీట్లు గెలవటం ఖాయమని అన్నారు. హైదరాబాద్ నగరంను ప్రపంచంలో గొప్ప నగరంగా ప్రసిద్ధి చెందేలా కేసిఆర్ సర్కార్ కృషి చేసిందని, త్వరలో కాంగ్రేస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి పెద్ద ఎత్తున వలసలు వస్తాయని అన్నారు. వచ్చే నెల 8న సీఎం భూపాలపల్లి పర్యటన ఉంటుందని, ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజి, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటారని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్,పలువురు కౌన్సిలర్‌లు దార పూలమ్మ, రజిత, బద్ది సమ్మయ్య, నూనె రాజు, రవీందర్, కో-ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య యాదవ్, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. అంతకు ముందు గణపురం మండలం గాంధీనగర్ నుండి భూపాలపల్లి ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించగా ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

# మళ్లీ వచ్చేది కేసిఆర్ ప్రభుత్వమే

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-గాంధీనగర్ నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి బైక్ ర్యాలీ**



గణపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వమే ఏర్పడుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే టికెట్ జాబితా విడుదల అనంతరం భూపాలపల్లికి వస్తున్న ఎమ్మెల్యే గండ్రకు భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు ఆధ్వర్యంలో స్వాగతం పలికిగ ఆంధీనగర్ నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..రానున్న ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, నియోజకవర్గంలో కూడా బిఆర్ఎస్ పార్టీని కార్యకర్తలు అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలుపు కోసం ప్రతి కార్యకర్త మూడునెలలు సైనికుల్లా పని చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో గణపురం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదనారావు, మండల అధికార ప్రతినిధి పోతే కరుణాకర్ రెడ్డి, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, బసవరాజ్‌పల్లి సర్పంచ్ చెరుకు కుమారస్వామి, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్, నాయకులు మారగాని శ్రీనివాస్ గౌడ్, గుర్రం తిరుపతి, గుజ్జ గంగాధర్ రావు, దౌడు రమేష్, బోయిని సాంభయ్య, మడుగురి శంకర్, వడ్లకొండ నారాయణ, డివి వంశీ, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన 14వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్



భూపాలపల్లి రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి టికెట్ ఇవ్వడంతో మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యే భూపాలపల్లి వచ్చిన సందర్భంగా వారికి పూలే బోకేను అందజేసి శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, 14వ వార్డు కౌన్సిలర్ దార పూలమ్మ-పోచయ్య, కో-ఆప్షన్ సభ్యుడు దొంగల ఐలయ్య యాదవ్, జంగేడు బిఆర్ఎస్ నాయకులు మాకోటి ఓదేలు, శివరాజు,పాల్గొన్నారు.

## పెరక సంఘం అర్బన్ కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణ పెరక సంఘం నూతన కమిటీ ఎన్నికైంది. పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షులుగా చుంచు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా గొల్ల రాజు, కోశాధికారిగా దిడ్డిగ శ్రీనివాస్, ఉపాధ్యకక్షులుగా అల్లం చంద్రయ్య, ముత సహదేవ్, కార్యద నిర్వాహక కార్యదర్శిగా భరత శ్రీనివాస్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. జిల్లా పెరక సంఘం అధ్యక్షులు సూరం రవిందర్, ప్రధాన కార్యదర్శి కారుకూరి నారాయణ, గౌరవ అధ్యక్షులు రాంనేని రవిందర్, అసోసియేషన్ అధ్యక్షులు నలిమెల సదయ్య, కార్య నిర్వాహణ అధ్యక్షులుకుమారస్వామి, ఉపాధ్యక్షులు కానుగంటి శ్రీనివాస్, సోమిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చిన కాటారం పోలీస్



కాటారం, ఆగస్టు 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం జాతీయ రహదారిపై వర్షాభావం వల్ల ఏర్పడిన గుంతలను కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ ఆధ్వర్యంలో మంగళవారం పూడ్చివేపించారు. జాతీయ రహదారిపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలను చూసి చలించి పోయిన ఎస్ఐ అభినవ్ తన సిబ్బంది సహయంతో భారీగా ఏర్డపిన గుంతలను తాత్కలికంగా పూడ్చివేతకు శ్రీకారం చుట్టారు. గుంతలను పూడ్చి మానవత్వం చాటుకున్న ఎస్ఐ అభినవ్ సేవల పట్ల మండల ప్రజలు కొనియాడుతున్నారు.వారితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసీలను మోసగించిన కేసిఆర్..!

**-బిసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్ నాని**

భూపాలపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ బిసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కేసిఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో 60శాతం ఉన్న బీసీలకు 20శాతం, కేవలం 5శాతం ఉన్న రెడ్లకు 33శాతం, కేవలం 0.3శాతం ఉన్న వెల్మలకు 16శాతం టికెట్లను కేటాయించారన్నారు. బిఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని శేఖర్ నాని తెలిపారు.

## ఏఐటియుసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి




కోల్‌బెల్ట్, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఈనెల 25 నుండి 27 వరకు గోదావరిఖనిలో జరిగే ఏఐటియుసి 16వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ కోరారు. పట్టణంలోని కోమురయ్య భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1942 నుండి ఏఐటియుసి అనేక పోరాట, ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపోందించటం జరుగుతుందని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్టీకరణ, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా మహాసభలలో పలు తీర్మాణాలను చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాంచందర్, ఎం విజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు సీటు కేటాయించకుండా అవమానపరుస్తారా..!



గణపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అధికార బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ప్రకటించిన జాబితాలో ముదిరాజ్ అభ్యర్థికి సీటు కేటాయిం చకపోవడం పట్ల ముదిరాజులను అవమానపరు స్తారా అని భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ ఎంప్లా యిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన (మెపా) జిల్లా ఆకుల సుభాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను కేవలం ఓట్లు వేయడానికి ఉపయోగించుకుంటారా అని, చట్టసభలకు పంపే ఆలోచన ఏమాత్రం లేదా అని ప్రశ్నించారు..? రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రకటించిన 119నియోజకవర్గాల్లో అన్ని చోట్ల ముదిరాజులు సంఖ్యాపరంగా బలంగా ఉన్నారన్నారు. తెలంగాణలో 60లక్షలకు పైగా జనాభా ఉన్న ముదిరాజులకు అధికార పార్టీ ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం ముదిరాజ్ సామాజిక వర్గాన్ని అవమానించినట్టే భావిచాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ అధిస్టానం పునారాలోచించి అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులకు టెకెట్లు కేటాయిం చాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు ప్రకటించారు.

## ఫోటో గ్రాఫర్స్ అధ్యక్షునిగా దుర్గేష్‌గౌడ్

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ కమిటీ ఎన్నికలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అధ్యక్షునిగా దుగ్గేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దొంతి సంతోష్‌గౌడ్, కోశాధికారి తక్కళ్లపెల్లి సోమేశ్వర్, గౌరవ అధ్యక్షులుగా గట్ల అమరేందర్, ఉపాధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా అడుప శ్రీకాంత్, ప్రచార కార్యదర్శులుగా కన్నయ్య, శివలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దుగ్గేష్‌గౌడ్ మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఫోటో గ్రాఫర్లు ప్రస్తుత రోజుల్లో ఫోటో గ్రాఫీ రంగానికి ఆదరణ కరువు కావడం వల్ల ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం తరుపున ఫోటో గ్రాఫర్ల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, రాజశేఖర్, విజయ్, బిక్షపతి, హరిప్రసాద్, సమయ్య, రామారావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ టికెట్ తెచ్చుకుంటా:బెల్లయ్యనాయక్

## శంకర్‌నాయక్ అరాచకాల నుండి మానుకోట ప్రజలకు విముక్తి కల్పిస్తాం

మహబూబాబాద్, ఆగస్టు22, ప్రభాతవార్త

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అరాచకాల నుండి మహబూబాబాద్ ప్రజలకు త్వరలోనే విముక్తి కల్పిస్తానని రాష్ట్ర ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ఓడిపోతాననే భయంతో రెండుచోట్ల పోటికి దిగుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అవినీతి పరులందరికి సిఎం కేసీఆర్ టికెట్ ఇచ్చారని విమర్శించాడు.



రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలను నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలందరి చూపు కాంగ్రెస్ వైపే ఉందని అన్నారు. శంకర్‌నాయక్ చేసే అరాచకాలను ప్రజలకు తెలియజేస్తానని అన్నారు. ప్రజలను ఓటు అడిగే హక్కు రాష్ట్రాన్ని ప్రసాదించిన కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. రాష్ట్రంలోని 12ఎస్టి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడం ఖాయం అన్నారు. వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి రాగానే అవినీతి అధికారులను వదిలిపెట్టే ప్రసక్తె లేదని హెచ్చరించారు. పార్టీ టికెట్ తెచ్చుకొని నియోజకవర్గంలో విజయఢంకా మోగిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్‌నాయక్, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, ఒబిసి మండల అధ్యక్షుడు లింగాల వీరభద్రం, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, నారాయణనాయక్, శంకర్‌నాయక్, కలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, ఆగస్టు22, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అల్పసంఖ్యాక వర్గానికి చెందిన వారు విదేశాలలో పైచదువుల నిమిత్తం సిఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. పోస్ట్‌గ్రాడ్యూయెట్/డాక్టరల్ చదువుల కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, సింగపూర్, జర్మనీ, జపాన్, న్యజిలాండ్ దేశాలలో చదువుటకు అర్హత గల అభ్యర్థులు ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 21వరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ ఈపాస్.సిజిజి.జివోవి.ఇన్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. వారి వార్షిక ఆధాయం రూ.5లక్షల లోపు ఉండాలన్నారు. ఈ స్కాలర్‌షిప్‌లో రూ.20లక్షలు రెండు విడుతలలో చెల్లించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు సెల్‌నెంబర్: 9177996098ను సంప్రదించాలన్నారు.

## సిఎంను కలసిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్



మహబూబాబాద్, ఆగస్టు22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు మళ్లీ టికెట్ కేటాయించడంతో మంగళ వారం ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా హైద్రాబాద్ ప్రగతిభవన్‌కు చేరుకొని సిఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సిఎం ఎమ్మెల్యేను ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు. విజయంతో తిరిగి రావాలని ఈ సందర్బంగా ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్‌కు ఎంతో రుణపడి ఉంటానని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాదించి నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతానని అన్నారు. ఇక నుండి రెట్టింపు ఉత్సాహంతో మహబూబాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగిస్తానని అన్నారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేలా కృషిచేస్తానన్నారు. వాటిపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తానన్నారు. ఆయన వెంట సతీమణి సీతామహాలక్ష్మి, కుతురు తేజస్విని, కుమారుడు సూర్యచంద్ర, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి.ఫరీద్‌లు ఉన్నారు.

## సెమిస్టర్ పరీక్షల్లో నలంద విద్యార్థుల ప్రభంజనం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు22, ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన 6వ సెమిస్టర్ ఫలితాలలో మహబూబాబాద్‌కు చెందిన నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యధిక జిపిఏతో పాటు అధికశాతం ఉత్తీర్ణత సాదించారని కళాశాల చైర్మన్ నూకల శ్రీరంగారెడ్డి, కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, డైరెక్టర్ డోలి సాధన, ప్రిన్సిపల్ వై.కృష్ణప్రసాద్‌లు మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. బిఎస్సి బిజెడ్‌సిలో ఎస్.కె సోహైల్ 8.46శాతం, బికాం విభాగంలో మల్లారపు వర్షిణి 8.43శాతం, బిఎస్సి ఎంపిసి దీకొండ స్వాతి 7.65శాతం, బి.ఏ విభాగంలో బొయిన మహేశ్వరి 8.14శాతం, బి.బి.ఏ విభాగంలో దాసరి మానస 7.69శాతం జిపిఏ సాదించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అదికశాతం జిపిఏ సాదించిన విద్యార్థినివిద్యార్థులను అభినందించారు.

## గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో పక్షపాత వైఖరి

కురవి, ఆగస్టు22, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుందని బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తమ ఇష్టానుసారంగా రహస్యంగా ఫైనల్ లిస్టను తయారుచేయడం సిగ్గుచేటన్నారు. కురవి మండలంలో మొదటి విడుతలో 40ఇండ్లు కేటాయించడం జరిగిందని వాటిని పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో రెవెన్యూ, పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సమక్షంలో డ్రా పద్ధతిలో ఎంపిక జరుగాలని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు నిబంధనలకు తూట్లుపొడుస్తూ నచ్చిన వారికి ఇండ్లు కేటాయించడంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయ శిక్షణ తరగతులు



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు22, ప్రభాతవార్త

మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక ఏకశీల ఏంజెల్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు రెండవరోజు మంగళవారం శిక్షణ తరగతులు కొనసాగించినట్లు అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆంగ్ల మాధ్యమంలో పిల్లలు, ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను అధిగమించడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో జరిగే టిచింగ్ లెర్నింగ్ ప్రాసెస్‌లో అంశాలపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలుగా ప్రధానోపాధ్యాయులు మహంకాళి బుచ్చయ్య, కె.జయసాగర్,మధు,లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## దోమల నివారణకు ముందస్తుగా ఫాగింగ్

గార్ల, ఆగస్టు22 ప్రభాతవార్త:



దోమల నివారణలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో గ్రామపంచాయితీ ఆద్వర్యంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఫాగింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు సీజనల్, అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మండల కేంద్రంలో పంచాయితీ సిబ్బందితో దోమలమందుతో ఫాగింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తాచెదారంను రోడ్లపై వేయకుండా పంచాయితీ చెత్తబండ్లను సద్వినియోగం చేసుకొని పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఇంటి పరిసరాలలో మురుగు నీరు నిలులేకుండా జాగ్రత్తలు వహించాలని, దోమలు నిలువకాకుండా ఇంటిలోపల, బయట పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమతెరలను ఉపయోగించి దోమల బారినుండి కాపాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, పాలకమండలి, పంచాయితీ సిబ్బంది, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



మరిపెడ, ఆగస్టు22, ప్రభాతవార్త

సీజనల్ వ్యాదులు ప్రభలకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మల్లష్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లంపేట స్టేజ్ వద్ద బాలవికాస స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 150మంది పేదలకు బిపి, షుగర్, బోధకాలు, క్యాన్సర్ తదితర వ్యాదులపై ఉచితంగా రక్తపరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భోజనం చేసే ముందు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు గొరెవెచ్చని నీటితో కాళ్లు, చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటి మాత్రమే తీసుకోవాలన్నారు. నివాస ప్రదేశాల్లో మురుగు నీరు నిలిచి ఉన్న చోట బ్లీచింగ్‌ఫౌడర్, బాల్స్, కిరోసిన్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర, సహకోఆర్డినేటర్ బజ్జూరి ఉపేంద్ర, ఎంపిటిసి బుజ్జిఅమర్‌సింగ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి



మహబూబాబాద్, ఆగస్టు22, ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 24న మోకుదెబ్బ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో గౌడులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్సవాల సందర్భంగా 24న ఉదయం మూడుకోట్ల సెంటర్‌నుండి గాయత్రి గుట్ట వరకు బైక్‌ర్యాలీ ఉంటుందని అనంతరం పద్మశాలి భవన్‌లో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాలకు కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, సిద్దిరాములుగౌడ్, అనంతుల రమేష్‌గౌడ్, చెరుకు సుధాకర్‌గౌడ్, కత్తివెంకటస్వామి, పెరుమాండ్ల గుట్టయ్య తదితరులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని గౌడ ప్రజలందరు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లింగాల వీరభద్రంగౌడ్, ధర్మపురి వెంకన్నగౌడ్, మొగులగాని వెంకన్నగౌడ్, బుడిగే భద్రసేనగౌడ్, గడ్డం సమ్మయ్యగౌడ్, మద్యల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర రమేష్‌గౌడ్, బొమ్మగాని మహేష్‌గౌడ్, బుర్ర శీనివాస్, జైపాల్‌గౌడ్, గంధసిరి వెంకన్నగౌడ్, గాడిపెల్లి శేఖర్‌గౌడ్, వినోద్‌గౌడ పాల్గొన్నారు.

## మోడీ ప్రజావ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు22, ప్రభాతవార్త

కార్మిక వర్గం ప్రధాని మోడీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్, హలావత్ లింగ్య పిలుపునిచ్చారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడాన్ని నిరసిస్తూ, కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని తదితర కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 29న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సంబందిత గోడపత్రికలను ఆవిష్కరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.జాబ్బార్, జిల్లా నాయకులు లక్ష్మయ్య, కృష్ణ, సురేష్, రామ్మూర్తి, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుల్లయ్యబోడుతండాలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



మండలంలోని పుల్లయ్యబోడు తండా గ్రామస్తులు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇటీవలే ఎమ్మెల్యే సహకారంతో చంద్రుతండా నుండి దేవ్లాతండా వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 65లక్షలు, అలాగే గూడూరు మండలం మదనాపురం నుండి పుల్లయ్యబోడు తండా మీదుగా పదహారుచింతల్‌తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూపాయలు 60లక్షలు మంజూరి చేయించారు. ఈ మేరకు గ్రామసర్పంచ్ బోడ సమ్మునాయక్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలోని తండాలకు మహర్దశ వచ్చిందన్నారు. కాగా నర్సంపేట నియోజకవర్గం నుండి మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సుదర్శన్‌రెడ్డి భారీ మెజారిటితో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అజ్మీర బిక్షపతి, ఉపసర్పంచ్ సుందర్‌నాయక్, అజ్మీర రాజు, అజ్మీర బాలాజీ, భూక్య కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పనికితగ్గ వేతనం ఇవ్వాలని సమ్మె నోటీస్

నెల్లికుదురు, ఆగస్టు 22, ప్రభాతవార్త



పనితగ్గ సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ స్థానిక పిఎచ్‌సీ డాక్టర్ వంశీక్రిష్ణకు ఎన్ఎచ్ఎం క్యాడర్ రాష్ట్ర కార్యదర్శి అశోద బాస్కర్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ....గత దశాబ్ద కాలంగా ఎన్ఎచ్ఎం కింద పనిచేస్తున్న వివిధ క్యాడర్ల ఉద్యోగులకు పనితగ్గ వేతనం ఇవ్వడం లేదని,ఇప్పటికైనా ప్రభుత్వం పనితగ్గ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఒగంట సమయం నిరసన వ్యక్తం చేసిన అనంతరం చేయాల్సిన కార్యక్రమాలపై కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసంఘం ఉద్యోగులు జిల్లా కార్యదర్శి కస్తూరి విజయ,లక్ష్మిప్రసన్న,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి

దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త




ప్రబలుతున్న సీజనల్ వ్యాదులను అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం ఉపాధ్యక్షులు రగుశాల సుమన్ అన్నారు. మంగళవారం గత నెల రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి రాష్ట్రం మొత్తం జలమయం అయినటువంటి విషయం తెలిసిందే. ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ మైదాన ఏజెన్సీ ప్రాంతాలతో పాటు మైదానంలోని లోతట్టు ప్రాంతాలు ఆదివాసీ ప్రాంతాలలో గిరిజన గూడాలు గుంపులు మొత్తం నీటితో నిండిపోవడం జరిగింది. ఈ క్రమంలో దాదాపు 50మందికి పైగా మృత్యువాత పడటంతో పాటు వాస్తు నష్టం ప్రాణ నష్టం కూడా జరిగింది. గ్రామంలో నీటి నిల్ల ఉండటం వలనల పారిశుద్ధ్య పనులు లోపించడంతో అనేక రకాల దోమలు వ్యాపించి టైఫాయిడ్, మలేరియా, డెంగూ ఇతరాత్ర జబ్బులకు ప్రజలు గురవుతున్నారని ప్రజల అమాయకత్వాన్ని ఆశ్రయించికున్నటువంటి గ్రామాలలో ఆర్ఎంపీలు కార్పొరేట్ ఆసుపత్రులతో కుమ్మక్కై ప్రజలను దోపిడి చేస్తున్నారని ప్రజలను విష జ్వరాల భారి నుండి వాడాల్సిన ప్రభుత్వం ఎన్నికల కులహాలను మునిగిపోయిందని ప్రజలను వారి ఆరోగ్యాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు పవన్‌సాయి, నాగార్జున రమేష్, సురేష్, బన్నీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌నాయకుల సంబరాలు

తొర్రూరు రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త



పాలకుర్తి నియోజకవర్గ పార్టీ టికెట్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కేటాయించడం పట్ల మండలంలోని చీకటాయపాలెంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి గెలుస్తారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గంపల శంకరయ్య, సర్పంచ్ బూర్గుల సరోజనవెంకన్న, ఎంపిటిసి వేల్పుకొండ అలివేలుసోమన్న, గ్రామపార్టీ అధ్యక్షుడు తండ కృష్ణయ్య, కార్యదర్శి కిషోర్, రైతుకోఆర్డినేటర్ అబ్బాస్, తండా రామస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత ఎంఈఓలను నియమించాలి

నెల్లికుదురు, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఇంచార్జులతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం శాశ్వత ఎంఈఓలను నియమించాలని టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు బాలు,శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా పలు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించారు.అనంతరం మండలంలోని నైనాల ఎంపియుపిఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ....ఉపాధ్యయ,విద్యారంగ సమస్యలు ఉద్యమాల ద్వారనే పరిష్కరించబడుతాయన్నారు.ఉపాధ్యాయులు మౌనం వీడి క్రియాశీలక పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.రాష్ట్రంలో ఖాలీగా ఉన్న 22వేల పై చిలుకు ఉపాధ్యాయ నియామకాలను వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం బాద్యులు ప్రవీణ్ కుమార్, ఉదయ్ కుమార్, రవి,రాజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో దోమల మందు పిచికారి

నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త



మండలంలోని నాగారం గ్రామంలో ఎస్సీ కాలనీలో మంగళవారం దోమల మందు పిచికారి చేశారు. కాలనీలో ఓ బాబుకు డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దోమల మందు పిచికారి చేయడం జరిగింది. కాలనీలో పలువురి ఇళ్లలో అలాగే రోడ్లకు ఇరువైపు నివారణ చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు వైద్యాధికారి ఎం.అరుణ్‌కుమార్ గ్రామాన్ని సందర్శించారు. వ్యాధిగ్రస్తుల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని దోమల వల్ల వ్యాదులు ప్రబలుతున్నందున వాటి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుద్ధ్యం, నిర్మూలిస్తూ అంటువ్యాదులను అరికట్టాలన్నారు. అంతకు ముందు వైద్యాధికారి ఉప ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ యూనిట్ మల్లేరియా అధికారి నంద సూపర్వైజర్, రాజు, సిబ్బంది, వినోద ఆశా కార్యకర్తలు అరుణ కళ్యాణి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు

దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఈ నెల 19వ తేదిన జిల్లా స్థాయి టార్గెట్ బాల్ పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో మండలానికి చెందిన ఆదర్శవాణి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ నాగబోయిన రవి క్రీడాకారులను అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలురు ఈ.అజయ్, జీవరుణ్‌సాయి, గణేష్, టీ.చరణ్, ఎస్.అజయ్, బాలికల విభాగం ఎం.అశ్విని, బి.పూర్ణ, బాయ్, పి.సునన్న, కావ్యశ్రీ, ఎంపికైనారు. చైర్మన్ రవి క్రీడల గురించి మాట్లాడుతూ క్రీడలు ఆడడం వలన శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడలలో వచ్చిన సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగం ఉపాధి కలుగుతుందని తెలియజేశారు. అలాగే విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎంపికై మన జిల్లాకు తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరును తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శశిధరచారి, డైరెక్టర్ బుచ్చన్న, ఏవో రమేష్, పిఈటిలు కార్తిక్, దేవేందర్, భరత్, అంజద్‌పాషా క్రీడాకారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు,ఆగస్టు 22,ప్రభాతవార్త




పాలకుర్తి నియజకవర్గ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇంజమూరి సుధాకర్ తెలిపారు.నూతన అధ్యక్షునిగా కొల్లావజ్జల రమేష్ శర్మ ప్రధాన కార్యదర్శిగా ఏడు నూతల ప్రవీణ్ కుమార్ కోశాధికారిగా ఓలేటి వెంకటాచార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ ప్రమాణ స్వీకారానికి పాలకుర్తి,దేవరుప్పుల,రాయపర్తి,కొడకండ్ల,పెద్ద వంగర,తొర్రూరు మండల అధ్యక్ష కార్యదర్శుల తో పాటు కాకిరాల హరిప్రసాద్ విశ్వేశ్వర రావు గంగు నవీన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీ మండల అధ్యక్షులుగా కుమారస్వామి

గార్ల, ఆగస్టు22 ప్రభాతవార్త:

మత్స్య సొసైటి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన మైసా కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మత్స్యసొసైటి జారిచేసిన ఉత్తర్వులను మంగళవారం పాత్రికేయులకు విడుదల చేశారు. జిల్లా ప్రభుత్వ మత్స్యశాఖ నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షులుగా మైసా అశోక్, కార్యదర్శిగా బోయిన అంజయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరక్టర్లుగా అంజయ్య, తిరుపతిదాస్, వీరస్వామి, వెంకన్న, లక్ష్మీనారాయణ, పూర్ణయ్య, లు ఎన్నికైనారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతు మత్స్య సంఘం సమస్యలను, సభ్యుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని పెర్కోన్నారు.

# సత్సంగ్ ట్రస్ట్ భూములను కాపాడండి

కేసముద్రం, ఆగస్టు 22, ప్రభాతవార్త

రాధాస్వామి సత్సంగ్ ట్రస్ట్‌కు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సత్సంగ్ హన్మకొండ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ భరత్‌సింగ్ కోరారు. రాజ్‌పుత్‌వాడీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాధాస్వామి భవనాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్సంగ్‌ను కాపాడడానికి, అభివృద్ధి చేయడానికి 30 ఎకరాల మాన్యం ఉందని అయితే ఇందులో కొంతమంది గిరిజనులు కౌలు చేస్తున్నారని తెలిపారు. వారి నుండి అధికారులు కౌలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా మండలంలో అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులు రాధాస్వామి భవనం,



భూములపై కన్నేసారని ఆరోపించారు. అధికారబలంతో ట్రస్ట్ భూములను కొట్టేసే ప్రయత్నంలో ఉన్నారన్నారు. రాధాస్వామి భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో దేవేందర్‌సింగ్, నారాయణసింగ్, మనోహర్‌సింగ్ పాల్గొన్నారు.

# వరద భాధిత కుటుంబాలకు నిత్యావసరాల అందజేత



కేసముద్రంరూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త

గత నెలలో కురిసిన భారీ వర్షాలకు సంభవించిన వరద ముంపుకు గురైన ములుగు మండలం కొండాయి గ్రామంలో మృతి చెందిన వారి కుటుంబాలకు కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన ధాత్వత్వ సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేసారు. ఈమేరకు మంగళవారం కొండాయి గ్రామానికి తరలివెళిన సేవా సంఘం ప్రతినిధులు భాధితులకు బియ్యం, నిత్యావసరాలు అందజేసారు. వరదల కారణంగా ఆ గ్రామంలో 8 మంది మృతి చెందారని వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం, అందుకు తగిన నిత్యావసర సరుకులను అందజేయడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టడానికి తమకు సహకరించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులు సతీష్, కామగోని శ్రావణ్, సంతోష్, భారత్ పాల్గొన్నారు.

# టీఆర్‌స్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

కొత్తగూడ, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండలంలో పెగడపల్లి. వేలుబెల్లి గ్రామాలలో టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ములుగు ఎమ్మెల్యే, ఎఐసిసి మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ధనసరి సీతక్క కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, వేలుబెల్లి సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ సహాయ కార్యదర్శి చెవ్వ విజేందర్, మహేందర్, గ్రండకోటి రాజు, రవికుమార్, కొంపెల్లి వెంకన్న, నగేష్, అనంతాచారి, చాట్ల



నాగార్జున, సాన శ్రీనివాస్, రాజబోయిన రాంకోటి, మంచ బాలరాజు, కీర్తి నర్సయ్య, పెనుక శ్రీకాంత్, కాట చిన్నవెంకన్న, పెగడపల్లికి చెందిన కర్నె రమేష్, బెల్లి సారయ్య, బొడ్డు సతీష్, నీలంపెల్లికి చెందిన ముస్కు హరీష్‌లు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వజ్జ సారయ్య, టీపీసీసీ నాయకులు చల్లా నారాయణరెడ్డి, ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, జెడ్పీటీసీ పుల్సం పుష్పలతశ్రీనివాస్, రాజం సారంగం, సోముల ప్రశాంత్‌యాదవ్, బొల్లు రమేష్, సంధీప్, కిసాన్ సెల్ జిల్లా నాయకులు ఉల్లెంగల రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అల్లాడి రాజు, జంపయ్య, కొక్కు సంపత్, బరిగెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని నెక్కొండ నూతన తహసీల్దార్ రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం గ్రీన్‌ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణంలో రామసీతాఫలం మొక్క నాటారు. తహసీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు నాటడం ప్రతి వ్యక్తి లక్ష్యంగా పెట్టుకోవాలని దీని వలన పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయడం జరుగుతుందని ఆక్సిజన్ అందించడానికి చెట్ల పెంపకం చాలా ఉపయోగం. వన ప్రేమికుడు సమ్మయ్య మాతో మొక్క నాటించడం సంతోషకరమైన విషయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్స్ మహమ్మద్ ఖాసీం, రాజేష్, రికార్డు అసిస్టెంట్ రమేషన, రాంగోపాల్, యాకయ్య పాల్గొన్నారు.

## గోపాలమిత్రలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

కొత్తగూడ ఆగస్టు 22 ప్రభాతవార్త



గోపాలమిత్రలు రాష్ట్రంలో 23 సంవత్సరాలుగా పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా గ్రామాలలో ఉంటూ పశువులకు వైద్యం అందిస్తున్నామని అందుకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగులుగా గుర్తించాలని గోపాలమిత్ర రాష్ట్ర అధ్యక్షులు మారబోయిన రవిందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కొత్తగూడ మండల గోపాలమిత్ర చీనూరి వెంకటేశ్వర్లు ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూర్య(సీతక్క)కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా 1530 మంది గోపాలమిత్రులు రాష్ట్రంలో పాడి పశువులకు రైతుల ఇంటికి ముందరే కృత్రిమ గర్భాధారణ సేవలందిస్తూ మేలు జాతి దూడల అభివృద్ధి చేస్తూ పాల ఉత్పత్తిని పెంపకంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టే గొర్రెలు, మేకలు, గేదెల పంపిణీ పథకాలను రైతులకు విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మమ్ముల్ని కరుణించి గౌరవ వేతనాన్ని రూ.3500 నుండి రూ. 8500 పెంచి 30 శాతం పిఆర్‌సి ప్రకటించినందుకు ఎల్ల వేళలా కేసిఆర్‌కు ఋుణపడి ఉంటామని అన్నారు.వాటితో పాటు మా అనుభవాన్ని మా వయసును మానవతా దృక్పదంతో అలోచించి మమ్ములను పశుసంవర్ధక శాఖలో శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు సువర్ణపాక సతీష్, ఎట్టి రవిలు ఉన్నారు.




## హోమియో మందులు పంపిణీ

గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం గూడూరు హోమియో డిస్పెన్సరీ వారి ఆధ్వర్యంలో హోమియో మందులు పంపిణీ చేసారు. ఈమేరకు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో హోమియో వైద్యాధికారిణి రజిత సీజనల్ వ్యాధులు, కళ్ల కలకలు, అంటు వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు హోమియో మందుల పనితీరు గురించి వివరించారు. ఈ సందర్భంగా 500 మంది విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గాంగు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చాట్ల భద్రమ్మ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. గ్రామ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి రూ.8500లు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో రమేష్‌నాయక్, కత్తి స్వామి, బుడిగె సతీష్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీలో అడ్మిషన్లకు ధరఖాస్తుల ఆహ్వానం

గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త

మహాత్మా జ్యోతీబా పూలే బిసి సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కొరకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండలంలోని మ ద్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న ఎంజెబిపి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు. ఈ సంవత్సరం నుండి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తున్న క్రమంలో కొత్తగా అడ్మిషన్లు ఇస్తున్న ట్లు తెలిపారు. బిఎ (ఐపిహెచ్), బి కాం (సిఎ), బిఎస్‌సి (ఎంపిసిఎస్), బిఎస్‌సి (బిజెడ్‌సి)లలో మొదటి సంవత్సర ప్రవేశాలకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉన్న విద్యార్థినులు ధరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థినులు తమ ధరఖాస్తులను నేరుగా తమ పాఠశాలలో అందజేయాలని కోరారు.

## విద్యుత్ సరఫరా సమస్యలతో ఇబ్బంది

కేసముద్రం, ఆగస్టు 22, ప్రభాతవార్త

కేసముద్రం మండల కేంద్రంలో వేళాపాళా లేకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ఆరోపించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కేసముద్రంలో మార్కెట్ సంస్థలతో పాటు వివిధ పరిశ్రమలు ఉన్నాయని, విద్యుత్ సరఫరాలో చోటు చేసుకుంటున్న అంతరాయం కారణంగా నిర్వాహకులుకు, కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. గ్రామాలలో విద్యుత్ నిరంతరం ఉంటున్నప్పటికీ మండల కేంద్రంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటున్నదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. లేని తీరుకు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కొత్తగూడ, ఆగస్టు 22, ప్రభాతవార్త

కొత్తగూడ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ చెక్కులు ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే దనసరి అనసూయ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, జెడ్పీటీసీ పుల్సం పుష్పలతశ్రీనివాస్, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ భారతి తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే!

## ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరే!!

## ప్రజలు సుఖ శాంతులతో ప్రశాంతంగా ఉండాలి

## జనంపై ఆ భగవంతుడి చల్లని చూపు ఉండాలి

## యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**ప్రభాతవార్త-హన్మకొండ:** ఎవరేమి చేసినా, ప్రతిపక్షాలు తలకిందులుగా పొర్లుదండాలు పెట్టినా, రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి అయ్యేది కల్వకుంట్ల చంద్రశేఖర్ రావేనని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజలు సుఖ శాంతులతో ప్రశాంతంగా జీవించాలంటే, కేసీఆర్ సీఎం కావాల్సిందేనని ఆయన అన్నారు. ఆ భగవంతుడి చల్లని చూపు, కృపాకటాక్షాలు ప్రజలపై ఉండాలని తాను కోరుకున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను సోమవారం తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్ ప్రకటించిన తర్వాత, మంగళవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన ఇలవేల్పు, ఇష్టదైవం యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. శాంతియుత ఉద్యమం ద్వారా తెలంగాణను సాధించిన సీఎం కేసీఆర్, ముఖ్యమంత్రి అయ్యేకే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుని ప్రజలు మెచ్చారని. ఇంత జనరంజకంగా, ప్రజోపయోగంగా పరిపాలన చేసిన సీఎం గతంలో రాలేదన్నారు. సీఎం కేసీఆర్ సీఎం కావాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ రావాలని, ప్రజలు ప్రశాంతంగా జీవించాలని తాను కోరుకున్నట్లు తెలిపారు. లక్ష్మీనర్సింహ స్వామి దీవెనలు అందరిపైనా ఉంటాయని, మహిమాన్వితమైన దేవాలయానికి మెరుగులు దిద్దిన భూతోన భవిష్యతి అన్న చందంగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్, ఆయన కుటుంబం, పార్టీ , ప్రభుత్వంపై దేవుడి దీవెనలుంటాయన్నారు.

# దివ్యాంగుల ఓటర్లను ప్రత్యక్షంగా పరిశీలించాలి



**మహబూబాబాద్, ఆగస్టు22, ప్రభాతవార్త**

దివ్యాంగుల ఓటర్లను ఎన్నికల అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐడిఒసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నడవలేని వారికి పోస్టల్ బ్యాలెట్ అందజేసేందుకు సమగ్ర నివేధిక అందించాలన్నారు. ఖాళీగా ఉన్న బిఎల్‌వో స్థానాలలో జూనియర్ పంచాయతీ అధికారులను తీసుకోవాలన్నారు. పెన్షన్ అధికారులు ఎంపిడివోతో కలసి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క దివ్యాంగ ఓటరును గుర్తించి నమోదు చేయాలన్నారు. జిల్లాలో సదరం దృవీకరణపత్రం పొందిన వారు 23844మంది ఉన్నారన్నారు. జిల్లా ఓటర్ల జాబితా ముసాయిదా నివేదిక సిడి రూపంలో సాఫ్ట్‌కాపిని అందజేయడం జరిగిందన్నారు. సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పనిసరిగా సందర్శించి దానిపై నివేదికలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అందజేయాలన్నారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు కావాల్సిన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ర్యాంపులు, మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ లైట్స్ వంటివి తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, పశుసంవర్ధకశాఖ అధికారి సుధాకర్, తహశీల్దార్లు, ఎలక్షన్ విభాగం అధికారులు శ్యామ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వృద్దుల దినోత్సవంను పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు కొంత సమయం తీసుకొని తప్పని సరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య పరిపాలనలో మన ఓటు ద్వారానే ప్రభుత్వాలను నిర్ధేశించవచ్చని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు ఓటు వేసేందుకు వీలుగా ప్రభుత్వం సెలవు ఉంటుందని, మన భవిష్యత్ సంక్షేమం అభివృద్ధి దిశగా కొనసాగేందుకు ఓటు హక్కు వినియోగించుకోవటం కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్ సంబందిత అధికారులు పాల్గొన్నారు.



# నేటి పెద్దల ఓటు యువతకు స్ఫూర్తి



## ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** నేటి పెద్దల ఓటు హక్కు యువతకు స్ఫూర్తి, నవతకు జాగృతని, ప్రతి ఒక్కరు ఓటింగ్‌లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ వీడియో సమావేశ మందిరంలో వయోవృద్ధులకు పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక సదుపాయల కల్పన తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు ప్రయోగాత్మకంగా వివరిస్తూ, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి ప్యాట్‌ల పనితీరుపై అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైందని, దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో వయో వృద్దులు, యువతీ యువకలు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎవరు కూడా తన ఓటును నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ఎనభై ఏళ్లు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుండి ఓటు హక్కును వేసే వెసులు బాటు కల్పించినట్లు ఆమె వివరించారు. ఇంటివద్ద నుండి ఓటు వేసే వారు ఎన్నికల ప్రకటన వెలువడగానే నిర్ణీత ఫారం నింపి తమ అభ్యర్థనను తెలియజేస్తూ పోలింగ్ అధికారి నేతృత్వంలోని సిబ్బంది వారి ఇంటి వద్దకు వచ్చి సీక్రెట్ బ్యాలెట్ విధానాన్ని అనుసరిస్తూ ఓటు వేయవచ్చునని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపుల ఏర్పాటు, వీల్ చైర్, క్యూలైన్ ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె. సత్యపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రసిడెంట్ దుర్గం సూరయ్య, టిపిపిఆర్ఏ ప్రసిడెంట్ జగన్నాథం, జనరల్ సెక్రటరీ రాజయ్య, ఎలక్షన్ సెల్ డిటిలు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు25,26 నాడు ఆధునిక వ్యవసాయ పరికరాలు,చీపనిముట్లు, యంత్రాల ప్రదర్శన

**నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు 25,26 ఆగస్టు నాడు ఆధునిక వ్యవసాయ పరికరాలు,పనిముట్లు మరియు యంత్రాల ప్రదర్శన ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ ప్రాజెక్టు కోసం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారు రూ.75 కోట్ల నిధులను కేటాయింపు చేశారు. అందులో నర్సంపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50 శాతం సబ్సిడీతో రూ.37.5 కోట్లు విడుదల. దాదాపు 63 వేల మంది రైతులకు వివిధ రకాలైన వ్యవసాయ పనిముట్లు పరికరాలు,యంత్రాలు మరియు ఆధునిక నూతన వరువడి సృష్టించినటువంటి యంత్రాలతో పాటు డ్రోన్లు కూడా అందుబాటులో ఉంచబడుతుంది. ప్రస్తుత పరిస్థితులలో కూలీ రేట్లు మరియు కూలీల కొరత కారణంగా దిగుబడులు తగ్గడమే కాకుండా రైతులకు వ్యవసాయం పట్ల అనాసక్తి పెరుగుతున్న క్రమంలో ఈ పథకంతో తక్కువ సమయంలో తక్కువ శ్రమతో రైతులు అధిక దిగుబడులే కాకుండా అధిక ఆదాయం పొందడం మరియు పంటలలో వైవిధ్యం తీసుకువావడానికి దోహదపడుతుందని అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో నూతన సాంకేతికతతో రైతులు అద్భుత ఫలితాలు సాధిస్తారన్నారు. ఇట్టి యంత్రాలను భారతదేశంలో ఉన్నటువంటి వివిధ కంపెనీలు ఈ ప్రదర్శనలో పాల్గొనడమే కాకుండా రైతులకు అందుబాటులో కూడా తీసుకురావడం జరగుతుందన్నారు. గత మార్చి మరియు ఏప్రిల్‌లో కురిసినటువంటి వడగండ్ల వానకు నష్టపోయినటువంటి వివిధ పంటలకు ఎకరాకు రూ.10 వేల చొప్పున దాదాపు రూ.42 కోట్లను 32,636 మంది రైతులకు పంపిణీ చేసే కార్యక్రమం త్వరలో మొదలుకావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలు(ఎఫ్‌పిఓ) గత సంవత్సరంలో ధాన్యం కొనుగోలుకు గాను వచ్చినటువంటి దాదాపు 73 లక్షల కమిషన్ సొమ్మును కూడా వారికి చెక్కుల రూపంలో అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 38 ఎఫ్‌పివోలు వివిధ వ్యాపారాలు నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహిస్తూ రైతులకు చేదోడు వాదోడుగా ఉంటూ చిన్న సన్న కారు రైతులను బలోపేతం చేయడమే కాకుండా తోటి రైతులకు అండగా నిలుస్తున్నారు. కావున నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులు మరియు రైతు బంధు సమితి సభ్యులు, గ్రామ కో ఆర్డినేటర్లు, మండల కో ఆర్డినేటర్లు, జిల్లా కార్యవర్గం, పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మరియు వివిధ స్థాయిలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు అందరూ ఈ యొక్క గొప్ప కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# నానో యూరియాతో ఖర్చు భారం తగ్గించుకోవచ్చు

## మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్

**మహాముత్తారం, ఆగస్టు 22, ప్రభాతవార్త**

మండల రైతులు వరి, పత్తి, మిరప, ఇతర పంటలలోనైనా 'నానో యూరియాను' వాడి యూరియ బస్తాలను 50%వరకు తగ్గించుకోవచ్చని మహాముత్తారం మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్ తెలిపారు. సాంప్రదాయ బస్తాఉ యూరియా గాలి, నీరు, నేల వలన కొంత కరుగకుండా నేలలో ఉండవచ్చని కానీ నానో యూరియా నీటిలో కలిపి వాడటం వలన 80%వరకు మొక్క గ్రహించుకుంటుందన్నారు. 2ఎంఎల్-4ఎంఎల్‌ల నానో యూరియా ఒక లీటరు నీటిలో కలిపి వాడవచ్చన్నారు. పంట పిలకదశల్లో, పూత దశలో రెండు సార్లు పిచికారి చేసి పైపాటుగా వేసే యూరియా అమ్మోనియాను తగ్గించవచ్చన్నారు. ఉపయోగించే ముందు బాటిల్‌ను బాగా కుదిసిన తరువాత వాడాలని, 'ప్లాట్‌ఫ్యాన్' 'కట్‌నాజల్'లను ఉపయోగించాలన్నారు. మంచులేని సమయంలో ఉదయం లేదా సాయంత్రంలో వాడాలన్నారు. పిచికారి తరువాత వర్షం లేకుంటే మంచి ఫలితం ఉంటుందన్నారు. దీనిని మొక్క పెరుగుదలకు ఉపయోగించే మందులు, నీటిలో కరిగే ఎరువులతో కలిసి వాడవచ్చన్నారు. పిచికారి చేసేటప్పుడు ఫేస్ మాస్క్, గ్లౌస్‌లు వేసుకొని పిచికారి చేయాలి, పిల్లలు, పెంపుడు జంతువులకు దూరంగా ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నానో యూరియా వాడి పైపాటు యూరియా పై ఖర్చు తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి సతీష్ కోరారు.

